# తెలంగాణ కిరణం

శనివారం, ఆగష్టు 17, 2024

ప్రజల కోసం - మాఅక్షరం

సంపుటి : 15 సంచిక : 92 పేజీలు : 8

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, rangareddy, nizamabad, nalgonda


# బీజేపీలో బీఆర్ఎస్ విలీనం


**- గవర్నర్‌గా కేసీఆర్ - కవితకు బెయిల్ - ఢిల్లీలో రేవంత్ హాట్ కామెంట్స్**



**న్యూఢిల్లీ/ హైదరాబాద్** రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు జరుగుతాయని అన్నారు రేవంత్ రెడ్డి. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్ రెడ్డి మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుకూ కీలక వ్యాఖ్యలు చేశారు. కచ్చితంగా బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందని నొక్కి మరీ చెప్పారు. అనంతరం జరిగే పరిణామాలను వివరించారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం తర్వాత కేసీఆర్‌ను గవర్నర్‌గా పంపిస్తారని రేవంత్ చెప్పుకొచ్చారు. లిక్కర్ స్కామ్ కేసులో జైలులో ఉన్న కవిత అప్పుడు బెయిల్ వస్తుందని తెలిపారు. కేటీఆర్‌కు కేంద్రమంత్రి పదవి వస్తుందని, తెలంగాణలో హరీష్‌రావు ప్రతిపక్ష నేతగా ఉంటారని అన్నారు. ఉన్న నలుగురు రాజ్యసభల ఎంపీలు కూడా బీజేపీలో చేరిపోతారని అన్నారు. అనంతరం కవితకు బెయిల్ వస్తుందని ఆమెను కూడా రాజ్యసభకు పంపిస్తారని చెప్పుకొచ్చారు.బీఆర్ఎస్, బీజేపీ విలీనం వార్తలు ఎప్పటి నుంచో వస్తున్నాయి. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో దీనిపై తెగ చర్చించుకుంటున్నారు. అందుకే పది రోజుల క్రితం ఇలాంటి వాటిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. మొదటి నుంచి తెలంగాణ కోసం, ప్రజల కోసం కొట్లాడిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమే నని అన్నారు. భవిష్యత్‌లో కూడా బీఆర్ఎస్ అలానే కొట్లాడుతుందన్నారు. ఇందులో ఎలాంటి సందేహం లేదని చెప్పుకొచ్చారు. దీనిపై తప్పుడు ప్రచారాలు చేస్తే మాత్రం సీరియస్ యాక్షన్ తీసుకుంటాని హెచ్చారించారు. కేటీఆర్ ఇచ్చిన క్లారిటీతో విలీనం చర్చకు ఫుల్‌స్టాఫ్ పడింది. అయితే ఇప్పుడు మరోసారి రేవంత్ రెడ్డి బిగ్ స్టేట్మెంట్ ఇవ్వడంతో మరోసారి చర్చకు తెరలేచింది. ఇంత వరకు చిన్నాచితకా నేతలో ఇతర వ్యక్తులో కామెంట్స్ చేస్తూ వచ్చారు.అయితే ఇప్పుడు ఏకంగా సీఎం స్థాయి వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడంతో మళ్లీ చర్చ మొదలైంది. దీనిపై బీఆర్ఎస్ నుంచి ఎలాంటి రియాక్షన్ వస్తుందో చూడాలి.

## షార్ నుంచి విజయవంతంగా ఎస్ఎస్ఎల్‌వీ డీ3 ప్రయోగం

**- 17 నిమిషాల్లో కక్ష్యలోకి చేరిన ఉపగ్రహాలు**



**శ్రీహరికోట** షార్ నుంచి ఎస్ఎస్ఎల్‌వీ డీ3 విజయవంతంగా ప్రయోగించారు. శుక్రవారం ఉదయం 9.17 నిమిషాలకు ఈ స్మాల్ శాటిలైట్ లాంచింగ్ వెహికల్ నింగిలోకి పంపించారు. దీనికి నిన్న అర్ధరాత్రి 2 గంటల నుంచి కౌంట్ డౌన్ ప్రక్రియ కొనసాగుతోంది. 9.17 నిమిషాలకు ప్రారంభమైన ప్రయోగం దాదాపు 17 నిమిషాల్లో పూర్తి అయింది. ఈ వెహికల్ ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ (ఈఓఎస్%-%08)తో పాటు

2లో ▶

# జమ్ముకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

- **ఆర్టికల్ 370 రద్దు తరవాత తొలిసారి ఎలక్షన్స్**
- **హరియాణా అసెంబ్లీకి ఒకే విడతలో జరగనున్న పోలింగ్**
- **రెండు రాష్ట్రాల్లో అక్టోబరు 1న వెల్లడికానున్న ఫలితాలు**




**న్యూఢిల్లీ** రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) సోమవారం మధ్యాహ్నం షెడ్యూల్ విడుదల చేసింది. ప్రధాని ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి జమ్మూ కశ్మీర్, హరియాణా అసెంబ్లీల ఎన్నికల తేదీలను ప్రకటించారు. జమ్మూ కశ్మీర్‌లో 87 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా మూడు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. తొలి విడత పోలింగ్ సెప్టెంబరు 18న రెండో విడత సెప్టెంబరు 25న, మూడో విడత అక్టోబరు 1న నిర్వహించనున్నారు. అక్టోబరు 4న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. జమ్మూ కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత తొలిసారి ఎన్నికలు జరగనున్నాయి. చివరిసారిగా 2014లో అక్కడ ఎన్నికలు జరిగాయి. మొత్తం 90 శాసనసభ నియోజకవర్గాలున్న హరియాణాలో ఒకే విడతలో ఎన్నికలు జరగున్నాయి. అక్టోబరు 1న పోలింగ్ నిర్వహించి జమ్మూ కశ్మీర్‌తో పాటు ఫలితాలను విడుదల చేయనున్నారు. హరియాణా అసెంబ్లీకి నవంబరు 6తో గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆ గడువులోగా ఎన్నికల నిర్వహణకు కసరత్తు చేస్తోంది. హరియాణాలో మొత్తం 2 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్టు తెలిపింది. సెప్టెంబరు 5న ఎన్నికల

2లో ▶




# వాజ్‌పేయికి నివాళులర్పించిన ప్రధాని మోడీ

**- నివాళులర్పించిన ప్రముఖులు**




**న్యూఢిల్లీ :** మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయిని 2018 ఆగస్ట్ 16న దేశం కోల్పోయింది. అటల్ జీ ఆరవ వర్ధంతి. ఈ సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలోని సాద్వీ అటల్ వద్ద మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయికి నివాళులర్పించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా వచ్చారు. ఈ సందర్భంగా భారతరత్న వాజ్‌పేయి చిత్రపటానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు కేంద్ర మంత్రులు, అధికార నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డీఏ) భాగస్వామ్యానికి చెందిన నేతలు కూడా వాజ్‌పేయికి నివాళులర్పించారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయిని స్మరించుకుంటూ ప్రధాని మోదీ సోషల్ మీడియా హ్యాండిల్‌లో రాశారు.. తన జీవితమంతా దేశసేవకే అంకితం చేశారు. భారతదేశం గురించి అతని కలను నెరవేర్చడానికి మేము నిరంతరం పని చేస్తూనే ఉంటాము. దీనితో పాటు నివాళి కార్యక్రమానికి సంబంధించిన కొన్ని చిత్రాలను కూడా ప్రధాని పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ప్రార్థనా సమావేశం కూడా ఏర్పాటు చేశారు. 2018లో ఈ రోజున ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో దీర్ఘకాల అనారోగ్యంతో మరణించారు. దేశ నిర్మాణంలో ఆయన చేసిన కృషికి లెక్కలేనంత మంది ప్రజలు ఆయనను గుర్తుంచుకుంటారు.ఈ సందర్భంగా హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. దేశంలో రాజకీయ స్వచ్ఛత, దేశ ప్రయోజనాల పట్ల

2లో ▶

# ఎల్ఆర్ఎస్‌పై రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం

**- వారికే అవకాశం**



**హైదరాబాద్** ఎల్ఆర్ఎస్‌పై గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జీవోకు సంబంధించి తాజాగా ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నియమ నిబంధనలు జారీ చేసింది. 2020 లో జారీ చేసిన జీవో 131, జీవో 135 ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో అక్రమ లే అవుట్లు, ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం తాజాగా నియమ నిబంధనలు జారీ చేసింది. ఈ మేరకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారు. అయితే 2020 ఆగస్టు 26 వ తేదీ కంటే ముందు రిజిస్టర్ చేసుకున్న లే అవుట్లకు మాత్రమే ఈ ఎల్ఆర్ఎస్ వర్తిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అయితే ఎల్ఆర్ఎస్‌కు సంబంధించి 2020 అక్టోబరు 15 వ తేదీలోపు స్వీకరించిన దరఖాస్తులను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామని తెలంగాణ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ప్రధాన కార్యదర్శి వెల్లడించారు. అయితే ఈ ఎల్ఆర్ఎస్‌కు సంబంధించి నియమ నిబంధనలు 2020లోనే విడుదల చేసినప్పటికీ.. వాటికి సంబంధించిన దరఖాస్తుల పరిశీలన ఈ ఏడాది జనవరిలో ప్రారంభం అయినట్లు ప్రభుత్వం తెలిపింది. ఇప్పటి వరకు మొత్తం 4,28,832 దరఖాస్తులను ప్రాసెస్ చేసినట్లు స్పష్టం చేసింది.ఇక ఎల్ఆర్ఎస్‌కు సంబంధించి 60,213 దరఖాస్తులకు ఆమోద ముద్ర పడగా వాటి ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ.96.60 కోట్ల ఆదాయం వచ్చినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

2లో ▶

## మంకీఫాక్స్ అంటువ్యాధి

- మంకీఫాక్స్‌ను గ్లోబల్ ఎమర్జెన్సీగా ఆరోగ్య సంస్థ ప్రకటన
- ఆఫ్రికా దేశంలో 17,500 మంకీ ఫాక్స్ కేసులు నమోదు
- హైదరాబాద్‌లోనూ అప్రమత్తమైన అధికారులు

2లో ▶



# రుణమాఫీ మొత్తం బోగస్

- అడ్డమైన ఆంక్షలు.. అర్థంలేని షరతులు
- అన్నదాతలను సిఎం నిండాముంచారు
- రుణమాఫీ పేరిట సీఎం మోసానికి తెరలేపారు
- రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం



**హైదరాబాద్ :** రుణమాఫీ పేరిట సీఎం రేవంత్ రెడ్డి మోసానికి తెరలేపారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రుణమాఫీ మొత్తం బోగస్ అని.. మిలియన్ డాలర్ల జోక్‌గా తేలిపోయిందని విమర్శించారు. అందుకే దాని నుంచి అటెన్షన్ డైవర్షన్ చేయడానికే ఈ రకమైన విన్యాసాలు చేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చెబుతున్న ఈ రుణమాఫీ.. స్వతంత్ర భారత దేశంలోనే రైతులకు జరిగిన అతిపెద్ద మోసమని కేటీఆర్ మండిపడ్డారు. ఒక దారుణమైన దగా, ఒక మాయ అని అన్నారు. రైతన్నలతో క్రూరమైన పరిహాసం ఆడిందని కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. అడ్డగోలు ఆంక్షలు, అర్థం లేని షరతులు, కూతలు-కోతలతో రైతు రుణమాఫీ ఉందన్నారు. అన్నదాతలను కాంగ్రెస్ పార్టీ నిండా

2లో ▶

# కొలను హనుమంత రెడ్డి సమక్షంలో..

# కాంగ్రెస్ పార్టీలో "చేరికలు"



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 16 (తెలంగాణ కిరణం ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలు రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా సీఎం పాలన దక్షతకు ఆకర్షితులై దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కొలను హనుమంత రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పేద ప్రజల కోసం రైతుల కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి,బొంగునూరి శ్రీనివాసరెడ్డి, బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, ఆకుల ప్రేమ్, కుమార్ యాదవ్, శివకుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ లక్ష్యం సెప్టెంబర్ 30 లోగా పూర్తి చేయాలి

## - రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



**సిరిసిల్ల, ఆగస్టు 16, (తెలంగాణ కిరణం విలేకరి):** సీఎంఆర్ లక్ష్యం సెప్టెంబర్ 30వ తేదీలోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. 2023-24 ఖరీఫ్ సీజన్ సీఎంఆర్ రా రైస్ లక్ష్యం పై జిల్లాలోని రైస్ మిల్లర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో అదనపు కలెక్టర్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2023-24 ఖరీఫ్ సీజన్ 1,34,861 క్వింటాళ్ల రా రైస్ ఇవ్వాల్సి ఉండగా, ఇప్పటిదాకా 63,742 క్వింటాళ్లు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎఫ్ సీ ఐ) సివిల్ సప్లై శాఖలకు



అప్పగించడం జరిగిందని వెల్లడించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లందరూ వారికి కేటాయించిన ధాన్యాన్ని వచ్చేనెల 30వ తేదీలోగా ఎఫ్ సీ ఐ, సివిల్ సప్లై కి సీఎంఆర్ రైసు రా రైస్ అందజేయాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో గడువు పెంచరని స్పష్టం చేశారు. అనంతరం జిల్లాలోని మిల్లుల వారిగా ఇచ్చిన లక్ష్యం వారు పూర్తి చేసిన ఉత్పత్తి వివరాలు వెల్లడించారు. ఇప్పటివరకు రా రైస్ ఇవ్వడంలో వెనుకబడిన మిల్లులను గుర్తించి వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని, ఆయా మిల్లులను నిత్యం తనిఖీ చేయాలని అధికారులు ఆదేశించారు. సీఎంఆర్ ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించే రైస్ మిల్లులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైస్ మిల్లర్లు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని రా రైస్ మిల్ యజమానులందరూ సమన్వయంతో ప్రభుత్వం అందించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని వివరించారు. గన్ని బ్యాగులు సమస్యను పరిష్కరించాలని రైస్ మిల్లుల యజమానులు అదనపు కలెక్టర్ ను కోరారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ జితేంద్ర ప్రసాద్, డీటీలు తదితరులు పాల్గొన్నారు.

# 'ఫాదర్ ఆఫ్ అగ్ని మిస్సైల్స్' ఇక లేరు..

**హైదరాబాద్** డీఆర్డీవో మిస్సైల్ సైంటిస్ట్ రామ్ నరైన్ అగర్వాల్ (84)హైదరాబాద్ లో కన్ను మూశారు. వయో సంబంధిత సమస్యలతో పోరాడుతూ మృతి చెందినట్లు తెలుస్తోంది. రాజస్థాన్లోని జైపుర్లో జన్మించిన ఆయన 1983 లో లాంచ్ అయిన అగ్ని ప్రోగ్రామ్లో విశేష సేవలు అందించారు. 'అగ్ని మిస్సైల్స్'కు తొలి ప్రోగ్రామ్ డైరెక్టర్గా పనిచేశారు. ఆయన్ను ఫాదర్ ఆఫ్ అగ్ని మిస్సైల్స్ గా పిలుస్తారు. 1990లో పద్మశ్రీ, 2000 లో పద్మ భూషణ్ అవార్డులు అందుకున్నారు.

# 117 జీవో రద్దు చేయాలి

**బద్వేలు** రాష్ట్రంలో అమలు జరిపిన 117 జీవో ఫలితంగా రాష్ట్ర విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల విశ్వాసం సడలిపోతున్నదని దీని వలన ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమైపోతున్నాయని పరిస్థితులు విషమించకముందే ప్రభుత్వం మేల్కొని 117 జీవో రద్దు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డిని కోరారు.రాష్ట్ర సంఘం పిలుపుమేరకు విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి నివాసంలో ఆమెను కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ మేనేజ్మెంట్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా వున్నాయని,పెరిగిన పనిభారంతో బాటు సమస్యలు పరిష్కారంకాక ఉపాధ్యాయుల అసంతృప్తి తీవ్రస్థాయిలో ఉన్నదని క్రింది సమస్యలన్నిటికి తగిన పరిష్కారం చూపే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని కోరారు. ప్రధానంగా జిఓ 117 రద్దు చేసి జిఓ 53 ప్రకారం టీచర్లను కేటాయించాలని,ప్రీప్రైమరితో బాటు 1 నుండి 5 తరగతులను ఒకే పాఠశాలగా నడపాలని,రాష్ట్ర వ్యాప్తంగా ఒకే సిలబస్ ఒకే పరీక్షా విధానం అమలు చేయాలని కోరారు.హైస్కూల్లో రెండు మీడియంలను సమాంతరంగా కొనసాగించాలని,ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుండి మినహాయించాలని,హైస్కూలల్లో నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించాలని, ఒక కిలోమీటర్ పైబడి దూరం నుండి వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.స్థానిక ప్రాంతాల పరిస్థితులను బట్టి మధ్యాహ్న భోజన పథకం మెనూ సవరించాలని,మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో పోస్టులను అప్గ్రేడ్ చేసి ప్రమోషన్లు, బదిలీలు వెంటనే జరిపించాలని,పిఎఫ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.కోవిడ్ సమయంలో మరణించిన మోడల్ స్కూల్ టీచర్ల వారసులకు కారుణ్య నియామకాలు కల్పించాలని,సర్వీస్ రూల్స్ వెంటనే విడుదల చేసి పిజిటిలకు జూనియర్ లెక్చరర్ హోదా కల్పించాలని తెలిపారు.ఎయిడెడ్ నుండి స్థానిక సంస్థలు మరియు ప్రభుత్వ పాఠశాలల్లో అబ్జర్బ్ అయిన ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యం కల్పించాలని,ఎయిడెడ్ పాఠశాలల ఖాళీలను భర్తీ చేసేందుకు తగు చర్యలు గైకొనాలని కోరారు.మినిమమ్ టైంస్కేల్ ఉపాధ్యాయులు మరియు సి ఆర్ ఎం టి ల సర్వీస్లను రెగ్యులరైజ్ చేయాలని,ప్లస్ టూ పాఠశాలల్లోని పిజిటి పోస్టులకు ప్రమోషన్లు ఇవ్వాలని తెలిపారు.పాఠశాలలకు రావలసిన అన్ని రకాల గ్రాంట్లు మంజూరు చేయాలని,విద్యుత్ బిల్లులు ప్రభుత్వమే చెల్లించాలని,వేసవి సెలవులలో నాడు-నేడు, ప్లస్ టూ తరగతులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవు మంజూరు చేయాలని కూడా తెలిపారు.పై సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం అందించి ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి సహకారం అందించాలని కోరారు.కార్యక్రమంలో ట్రెజరర్ నరసింహారావు జిల్లా కార్యదర్శి ఏజాస్ అహ్మద్ ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్ నాయకులు కృష్ణారెడ్డి,మజ్జారి చెన్నకేశవులు కొండయ్య బత్తుల చంద్రశేఖర్ గోపీనాథ్ కరిముల్లా హిపాజతుల్లా వీరనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్‌పై రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం

దాదాపు 75 శాతం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు సంబంధించి దరఖాస్తుదారులు పూర్తి వివరాలు సమర్పించలేదని ప్రభుత్వం తెలిపింది. దరఖాస్తులకు తగిన పత్రాలు సమర్పించలేదని ఇప్పటికే ఎల్ఆర్ఎస్‌కు అప్లై చేసుకున్నవారికి ఇప్పటికే తెలియజేసినట్లు పేర్కొంది. అయితే ఆ సర్టిఫికేట్లను సదరు దరఖాస్తుదారులు ఇంకా అప్‌లోడ్ చేయకపోవడంతో వాటిని ఇప్పటివరకు ప్రాసెస్ చేయలేకపోయినట్లు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారు. అయితే డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేసేందుకు దరఖాస్తుదారులకు అవకాశం కల్పించామని సేల్ డీడ్, ఈసీ, మార్కెట్ విలువ సర్టిఫికెట్, లే అవుట్ కాపీలను అప్‌లోడ్ చేయవచ్చని పురపాలకశాఖ తెలిపింది. దరఖాస్తుదారులు తమ ఫోన్ నంబర్, అడ్రస్ సహా ఇతర వివరాల ఆధారంగా లాగిన్ అయి మొబైల్ నెంబర్‌కు వచ్చిన ఓటీపీ ఆధారంగా దరఖాస్తులను ఎడిట్ చేసుకోవచ్చని పేర్కొంది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, నగరాభివృద్ధి సంస్థలు, జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు ఎలాంటి సందేహాలు, సమస్యలు ఉన్నా హెల్ప్‌డెస్క్‌ల ద్వారా తీర్చుకోవచ్చని సూచించింది.

# మంకీఫాక్స్ అంటువ్యాధి

న్యూఢిల్లీ : కరోనా కంటే మంకీఫాక్స్ డేంజర్,ఇది అంటువ్యాధి అని ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ ఎమర్జెన్సీగా ప్రకటన జారీ చేయడంతో హైదరాబాద్ నగరంలో అలర్ట్ ప్రకటించారు. ఆఫ్రికా దేశ విద్యార్థులు హైదరాబాద్ నగరంలో ఉన్న నేపథ్యంలో అప్రమత్తత ప్రకటించారు.ఆఫ్రికా దేశంలో ఇప్పటికే 17,500 మంకీ ఫాక్స్ కేసులు నమోదయ్యాయి.ఈ మహమ్మారి వల్ల 460 మంది మరణించారు. ఇది అంటువ్యాధి కావడంతో ఆఫ్రికన్ విద్యార్థులు హైదరాబాద్ నగరంలో ఎక్కువగా ఉన్నందున డబ్ల్యూహెచ్ఓ హెచ్చరికతో హైదరాబాద్ వైద్యాధికారులు అప్రమత్తమయ్యారు.

## జమ్ముకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

నోటిఫికేషన్ జారీచేసి అదే రోజు నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. చివరి తేదీ సెప్టెంబరు 12 కాగా సెప్టెంబరు 16 ఉపసంహరణకు గడువు.కాగా, కశ్మీర్‌లో సెప్టెంబరు 30లోగా ఎన్నికల ప్రక్రియను పూర్తిచేసి, ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అంతేకాదు, గత నెల కశ్మీర్‌లో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రహోదాను పునరుద్ధరించి, త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకటించింది. ఎన్నికల సంఘం జమ్మూ కశ్మీర్‌లో పర్యటించి భద్రత సహా ఏర్పాట్లును సమీక్షించింది. ఇక, అమర్‌నాథ్ యాత్ర ముగిసిన మర్నాడు ఆగస్టు 20న ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు. ప్రస్తుతం జమ్మూ కశ్మీర్‌లో 87 లక్షల మంది ఓటర్లు ఉండగా వీరిలో కొత్త ఓటర్లు 3.70 లక్షల మంది. అత్యధిక సంఖ్యలో యువ ఓటర్లు ఉన్నారని సీఈసీ రాజీవ్ కుమార్ వెల్లడించారు.మార్పును కోరుకుంటోన్న కశ్మీర్ ప్రజలు కొత్త భవిష్యత్తును సృష్టించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఇటీవల తాము ఆ రాష్ట్రంలో పర్యటించినప్పుడు త్వరగా ఎన్నికలు నిర్వహించాలని కోరారని చెప్పారు. 'ప్రజలు మార్పును కోరుకోవడమే కాకుండా ఆ మార్పులో భాగం కావాలని కూడా నిరూపిస్తున్నారు.. ఆశ, ప్రజాస్వామ్యం సంగ్రహావలోకనం ప్రజలు ఆలోచనను మార్చాలని కోరుకుంటున్నట్లు చూపిస్తుంది వారు తమ విధిని తామే రాయాలనుకుంటున్నారు. ప్రజలు బుల్లెట్ల కంటే బ్యాలెట్లను ఎంచుకున్నారు లోక్‌సభ ఎన్నికల సమయంలో ఇది తేటతెల్లమయ్యింది పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు ' అని వ్యాఖ్యానించారు.

# షార్ నుంచి విజయవంతంగా ఎస్ఎస్ఎల్వీ డీ3 ప్రయోగం

ఎస్ఆర్%-%0 డెమోశాట్ అనే చిన్న తరహా ఉపగ్రహాలను మోసుకెళ్లింది. వీటనిని సర్క్యులర్ ఆర్బిట్‌లో ఉంచింది. ఈ ఉపగ్రహాలు రక్షణ రంగంతో పాటు ఇతర రంగాలకు సర్వీస్ అందించబోతున్నాయి. 119 టన్నుల బరువు కలిగి 34 మీటర్లు పొడువు 2 మీటర్లు వెడల్పు ఉన్న ఎస్ఎస్ఎల్వీ డీ3 రాకెట్ ప్రయోగం మొదటి దశలో 87 టన్నుల ఘన ఇంధనాన్ని ఉపయోగించారు. దీన్ని కేవలం 124 సెకన్లలో పూర్తి చేశారు. తర్వాత 7.7 టన్నుల ఘన ఇంధనంతో 384.2 సెకన్లకు, మూడో దశను 4.5 టన్నుల ఘన ఇంధనంతో 674.9 సెకన్లకు పూర్తి చేశారు. నాల్గో దశలో 175.5 కేజీల బరువు ఉన్న ఈఓఎస్%-%08 మొదటిగా కక్ష్యలో ప్రవేశ పెట్టింది. తర్వాత ఎస్ఆర్%-%0 డెమోశాట్ ఉపగ్రహాన్ని లియో ఆర్బిట్‌లో ప్రవేశ పెట్టింది.

## సూర్యాపేట జిల్లా కేంద్రంలో

# పి.ఎన్.ఆర్ టౌన్ షిప్‌లో చోరీ

### - వెనుక గోడకు రంధ్రం పెట్టి లోనికి చేరబడిన దొంగలు...

### - తాళాలు వేసిననాలుగు ఇళ్లలో చోరీ 12 తులాల బంగారం వెండి 40,000 నగదు అపహరణం..

### - పట్టించుకోని పోలీసులు.- ఆందోళన లో కాలనీ వాసులు

పిఎన్ఆర్ టౌన్ షిప్ లో మళ్లీ దొంగలు హల్చల్ చేసారు. తాళాలు వేసిన నాలుగు ఇళ్లలో బుధవారం రాత్రి చోరీ చేసి 12 కులాల బంగారం 40,000 నగదు కొంత వెండి ని దొంగిలిచ్చినట్లు కాలనీవాసులు తెలిపారు 50 రోజులని మూడుసార్లు దొంగతనాలు జరగడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు కత్తులు ఇనుపరాలతో ముసుగులు వేసుకొని హల్చర్ చేస్తున్నారు.మండల పరిధిలోని కుడ కుడ శివారు జూనితీ టౌన్ షిప్ లో గత 50 రోజుల్లో 3 సార్లు దొంగతనాలు జరగడం తో కాలని వాసులు భయాందోళన చెందుతున్నారు. కాలనీ లోని 6వ వీది లో నగేష్, ఇంట్లో 12తులాల బంగారం నూనె సత్యనారాయణ ఇంట్లో 40వేలు నగదు, సిల్వర్. బాలస్వామి నీలమ్మ ఇళ్లలో చోరీ చేశారు. గత 50 రోజుల్లో 3 సార్లు గుర్తు తెలియని వ్యక్తులు టౌన్షి ప్ లో 7 ఇళ్లలో చోరీ కి దిగి బంగారం వెండి తో పాటు నగదు దొంగలించారు. ముందు గేటు వైపు వాచ్మేన్ ఉండడంతో వెనుక గోడకు రంధ్రం పెట్టి లోనికి చూడబడ్డారు. ప్రతి వీధికి సీసీ కెమెరాలున్నప్పటికీ ముసుగులతో వచ్చి రాత్రి వేళలు తాళాలు వేసిన ఇళ్ళ ను టార్గెట్ గా పనిచేసుకొని దొంగతనాలకు పాల్పడ్డట్లు కాలని వాసులు తెలిపారు. పోలీసులు విచారణ చేపటినప్పటికీ ఎలాంటి ఆచూకీ తెలియకపోవడంతో కాలని వాసులు అందోళనకు గురవుతున్నారు. రాత్రి వేళలో దొంగలు సీసీ కెమెరాలకు దొరకకుండా మూసుకులతో చెట్లపొదలు చాటుగా వచ్చి ఇళ్ళ లో దొంగతనాలకు పాల్పడుతున్నారు. దాంతో గత నెల రోజులు క్రితం కాలని లో ఇండ్ల ముందు ఏళ్ల తరబడి పెంచుకున్న పచ్చని పూల పండ్ల మొక్కలు నిర్ధాక్షిణ్యనీగా నరికి వేసుకుంటున్నారు. ప్రతి ఇంటిలో ఉన్న మొక్కలు, వీధుల్లో ఉన్న మొక్కలు దొంగల భయానికి నరికి వేస్తున్నారు. వరుస దొంగ తనాలు జరిగి కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నప్పటికి పోలీసులు కనీసం పెట్రోలింగ్ కు రాకపోవడం విశేషం . మరో విషయం ఏమిటంటే ఇదే కాలనీలో జిల్లా అసిస్టెంట్ కలెక్టర్, ముగ్గురు ఎస్సైలు మరికొందరు పోలిసు శాఖ లతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు ఈకాలని లో నివాసం ఉంటున్నారు. సంఘటన జరిగిన రోజు వచ్చి పోలీసులు విచారణ చేసుకుని వెళ్లడం తప్ప ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో వరుస దొంగతనాలు కొనసాగుతున్నాయి.పోలీసులు కనీస రక్షణ కల్పించక పోవడం తో రాత్రి వేళలు కాలని వాసులే టీములు గా ఏర్పడి గస్తీలు తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా పోలీసులు పి ఎన్ ఆర్ కాలనీకి రక్షణ కల్పించాలని కోరుతున్నాను.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నగధు పురస్కారం

**కమాన్ పూర్** స్వంత గ్రామం పై మమకారంతో, తన తండ్రి దివంగత ప్రభుత్వ పాఠశాల ప్రధానాచార్యులు సౌమిత్రి నారాయణచార్యుల జ్ఞాపకంగా హైద్రాబాద్ చిలుకలగూడ కట్టా మైసమ్మ ప్రధాన పూజారి సౌమిత్రి తిరుమలచార్యులు కల్వచర్ల ప్రభుత్వ పాఠశాలకు బడిగంట, విద్యార్థులకు నోటు బుక్కులు, పెన్నులతోపాటు, 35వేల ఖరీధుగల షూలు, సాక్సులు, పరీక్ష ప్యాడులను అందజేశారు. అంతేగాక విద్యార్థులను ప్రోత్సహిస్తూ యస్.యస్.సి ఫలితాలలో మొదటి మూడు ర్యాంకర్లకు ప్రోత్సాహక బహుమతి, అభినందన పురస్కారంగా ముగ్గురికి కలిపి పదివేల రూపాయలు గత యేడు ప్రకటించారు కాగా మొదటి బహుమతి కారుపాకల అమల-శ్రీనివాస్ దంపతుల కూతురు కీర్తన (8.8జిపిఏ) కు 5,000/-, రెండవ బహుమతి యాదగిరి రమ-కుమారస్వామి కూతురు భావన (8.5జిపిఏ)కు 3000/-, మూడవ బహుమతి కందికట్ల స్వప్న-శ్రీనివాస్ కూతురు అంకితకు 2000/-లను ఈ స్వాతంత్ర్య దినోత్సవం పాఠశాల వేడుకలలో తన తల్లిగారైన సౌమిత్రి సుగుణమ్మ గారిచేత అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానచార్యులు శోభన్ రావు, ప్రాథమిక పాఠశాల ప్రధానాచార్యులు చంద్రశేఖర్ రెడ్డి, మాజీ జడ్పీటీసి గంట వెంకటరమణరెడ్డి, పాఠశాల అమ్మ ఆదర్శ కమిటి చైర్మెన్ బొనగాని హారిక, మాజీ యంపీటీసీ కొట్టె సందీప్, మాజీ సర్పంచ్ దేవ రామస్వామి, పురప్రముఖులు కొలిపాక సారయ్య, ముచ్చుకుర్తి శ్రీనివాస్, మేకల మారుతి, రొడ్డ సంపతి, శావ సురేష్ సిద్ధూ, రేండ్ల సుధాకర్, పంచాయతి కార్యదర్శి శ్రీధర్, పాఠశాల ఉపాధ్యాయిలు పాల్గొన్నారు.

# రుణమాఫీ మొత్తం బోగస్

ముంచిందని అన్నారు. అర్హులైన రైతుల్లో సగం మందికి కూడా రుణమాఫీ జరగలేదని తెలిపారు. రెండు లక్షల రుణమాఫీ కోసం 40వేల కోట్లు అవుతుందని రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి ముందు చెప్పారని కేటీఆర్ గుర్తుచేశారు. ఒక సంవత్సరం నేను కడుపుగట్టుకుంటే ఈ డబ్బును అనాయసంగా కట్టేయొచ్చని రేవంత్ చెప్పిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. ఎన్నికలు అయిపోగానే మళ్లీ ఈ లెక్క మారింది.. 31వేల కోట్లతో రుణమాఫీ చేయాలని కేబినెట్ తీర్మానించిందని తెలంగాణ సీఎంవో జూలైలో ఒక ట్వీట్ చేసిందని తెలిపారు. రుణం తీసుకున్న ప్రతి ఒక్కరూ అర్హులే అని ఎన్నికల ముందు చెప్పారని.. ఇప్పుడు కొర్రీలు పెడుతున్నారని విమర్శించారు. రుణమాఫీ లెక్కలు చూస్తే.. ఉద్యోగికి రుణమాఫీ కట్.. పెన్షనర్‌కు కట్.. ఇన్‌కం ట్యాక్స్ కట్టేటోళ్లకు కట్.. రేషన్ కార్డు లేకుంటే కట్ చేశారని కేటీఆర్ అన్నారు. ఇవన్నీ ఎన్నికల ముందు చెప్పలేదని అన్నారు. సీఎం అంటే నిజానికి చీఫ్ మినిస్టర్.. కానీ ఇప్పుడు కటింగ్ మాస్టర్‌లా పరిస్థితి అయిపోయిందని ఎద్దేవా చేశారు. 60 శాతం మందికి ఎగ్గొట్టి.. కేవలం 40 శాతం మందికి చేసి.. 100 శాతం రుణమాఫీ చేశామని చెప్పుకుంటున్న మొట్ట మొదటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. ఇంతకుమించిన దగా, మోసం, రైతు ద్రోహం మరొకటి ఉండదని విమర్శించారు. సవాలక్ష కొర్రీలు, దిక్కుమాలిన ఆంక్షలతో మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను బ్యాంకులు, అధికారుల చుట్టూ పడిగాపులు గాచే పరిస్థితి తీసుకొచ్చారని అన్నారు.

అంకెలు మార్చి.. రంకెలు వేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు. మార్పు మార్పు అని రైతులను ఏమార్చారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మొదటి మోసం.. లోక్‌సభ ఎన్నికలకు ముందు దేవుడి మీద ఒట్లు పెట్టి రెండో మోసం.. కేసీఆర్ మీద ద్వేషం.. సకలజనులకు మోసం.. అనేది ప్రభుత్వ పాలసీగా ఉందని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ మోసం, రెండు లక్షల ఉద్యోగాలు మోసం.. ఆడబిడ్డలకు నెలకు రూ.2500 మోసం, తులం బంగారం మోసం, విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు మోసం, 4వేల నిరుద్యోగ భృతి మోసం, జాబ్ క్యాలెండర్ మోసం, దళితులకు 12లక్షలు ఇస్తామన్న మోసం, ఆటో అన్నలకు ఏడాదికి 12 వేలు మోసం, రైతు కూలీలకు నెలకు వెయ్యి మోసం, కౌలు రైతులకు రైతు భరోసా మోసం.. మొత్తంగా చూస్తే రుణమాఫీనే అతిపెద్ద మోసం అని విమర్శించారు.రుణమాఫీకి ఎన్నికల ముందు చెప్పింది 40వేల కోట్లు, కేబినెట్ తీర్మానంలో చెప్పింది 31వేల కోట్లు, బడ్జెట్‌లో చెప్పింది 26వేల కోట్లు అని చెప్పారని కేటీఆర్ గుర్తుచేశారు. కానీ ఆఖరకు నిన్నటివరకు జరిగిన రుణమాఫీ కేవలం 17,934 కోట్లు మాత్రమే అని తెలిపారు. 22,37,748 మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని చెప్పారు. ఇన్ని కోతలు పెట్టి.. పంద్రాగస్టులోపు రుణమాఫీ చేస్తామని దేవుళ్ల మీద ఒట్లు పెట్టి.. చిల్లర మాటలు, చిల్లర కూతలు అని విమర్శించారు. ఇందులో కూడా ఎన్ని వస్తాయో, ఎన్ని ఖాతాల్లో పడతాయో, దానికి సంబంధించి ఎన్ని కటింగ్‌లు ఉంటాయో తెలియదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మొదటి దఫాలో ఒకటే టర్మ్‌లో 35 లక్షల మంది రైతులకు 17వేల కోట్ల రుణమాఫీ చేశామని కేటీఆర్ చెప్పారు. మొదటి టర్మ్‌లో లక్ష రూపాయల వరకే రుణమాఫీ చేస్తే.. 35 లక్షల మంది రైతులకు 17వేల కోట్ల రుణమాఫీ అయ్యిందని అన్నారు. ఇప్పుడు రెండు లక్షల రుణమాఫీకి కూడా 17,934 కోట్లు అవుతుందని ప్రశ్నించారు. ఈ ఒక్క లెక్కతో కాంగ్రెస్ రుణమాఫీ ఎంత దగానో, ఎన్ని లక్షల మందిని ముంచారో అర్థమవుతుందని అన్నారు.

తాము అధికారంలో ఉన్నప్పుడు రుణమాఫీ చేసి, రైతుబంధు కూడా వేశామని చెప్పారు. మొత్తంగా చూస్తే.. 72వేల కోట్ల రైతుబంధును అకౌంట్లలో డిపాజిట్ చేశామని తెలిపారు. అదే సమయంలో దాదాపు 30వేల కోట్లు రుణమాఫీ చేశామని అన్నారు. అంటే రైతులకు రుణమాఫీ, రైతుబంధు రూపంలో లక్ష కోట్లు ఇచ్చామని స్పష్టం చేశారు. వానకాలానికి ఇవ్వాల్సిన రైతుభరోసా 11,400 కోట్లు ఎగ్గొట్టావ్ కదా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జూలైలో రైతుబంధు పడేదని.. ఇవాళ రైతుబంధు పడిందా? అని అడిగారు. రైతుబంధు ఇచ్చే సూచన కూడా కనిపించడం లేదని అన్నారు. మొన్న యాసంగిలో ఎకరానికి 7500 ఇవ్వలేదని.. అప్పుడు 4వేల కోట్లు ఎగ్గొట్టారని కేటీఆర్ విమర్శించారు. రైతుభరోసా కింద ఓవరాల్‌గా ఇవ్వాల్సిన 15వేల కోట్లలో అది ఇవ్వలేదు. రైతు రుణమాఫీ కింద 17వేలు ఇచ్చి ఫోజులు కొడుతున్నారని మండిపడ్డారు. రైతు రుణమాఫీ దగా, మోసం అని అన్నారు. రైతులను నమ్మించి తడి గుడ్డతో గొంతు కోసినవాడు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. పాత గోడకు కొత్త సున్నం వేసినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. నీ అడ్డమైన ఫీట్లు చూసి.. ఇన్ని రకాల మోసాలు చేయొచ్చా అని గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వాళ్లు కూడా ఆగమవుతున్నారని అన్నారు. బీజేపీలో బీఆర్ఎస్ త్వరలోనే విలీనం అవుతుందని, ఆ వెంటనే కేసీఆర్ గవర్నర్, కేటీఆర్ కేంద్రమంత్రి కాబోతున్నారని రేవంత్ చేసిన వ్యాఖ్యలపై కౌంటర్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి తొందరలోనే అమెరికా అధ్యక్షుడు కాబోతున్నాడని వ్యంగ్యంగా మాట్లాడారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం ప్రెస్‌మీట్ పెట్టి మరీ.. రైతు రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రచారాన్ని కేటీఆర్ ఎండగట్టారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నకు స్పందించిన కేటీఆర్.. రేవంత్ రెడ్డి తొందరలోనే అమెరికా అధ్యక్షుడు కాబోతున్నాడని%ా% అలా నేను కూడా స్టోరీలు చెప్పగలనని అన్నారు. ' రేవంత్ రెడ్డి తొందరలోనే అమెరికా అధ్యక్షుడు కాబోతున్నాడు. మనోడు అమెరికా అధ్యక్షుడు అయితడని.. మొన్ననే కేజీఎఫ్‌లో ఏదో మీటింగ్ పెట్టి ఆయనెవరో చెప్పారు కదా.. ఈయనే అయితడేమో మరి' అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ట్రంప్ సరిపోతలేదని.. రేవంత్‌ను పిలుస్తున్నారేమో అని వెటకారంగా అన్నారు. మాకు రాజీనామాలు కొత్త కాదు.. రేవంత్ రెడ్డికి మోసాలు కొత్త కాదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి మాట తప్పిన సన్నాసి ఎవరని ప్రశ్నించారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణంపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంపై కూడా కేటీఆర్ స్పందించారు. మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.. యథాలాపంగా మాట్లాడుతూ ఒక్క మాట అన్నానని.. అందుకే క్షమించాలని సోదరీమణులను అడిగానని చెప్పారు. తాను ముందుకొచ్చి ఆ మాట మాట్లాడానని తెలిపారు. సబితక్క, సునీతక్క, కోవా లక్ష్మక్క గురించి పనికిమాలిన మాటలు మాట్లాడినందుకు క్షమాపణలు చెప్పే ఇంగితం గానీ, సంస్కారం గానీ ఉందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. సంస్కారం ఉంటే క్షమాపణ చెప్పాలని కోరారు.సంపూర్ రుణమాఫీ జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రచారంపై ప్రశ్నించారు. వంద శాతం రుణమాఫీ ఎక్కడ జరిగిందని కాంగ్రెస్ నాయకులను ఆయన ప్రశ్నించారు. రుణమాఫీపై మీరు చెప్పిన మాటల్లో నిజం ఒక్క శాతం నిజం ఉన్నా సరే.. సెక్యూరిటీ లేకుండా నీ కొడంగల్ నియోజకవర్గానికి రావాలని సవాలు విసిరారు. కొడంగల్ నియోజకవర్గంలోని ఏ గ్రామంలో అయినా సరే వంద శాతం రుణమాఫీ జరిగిందని చెబితే అక్కడికక్కడే రాజీనామా చేస్తానని అన్నారు. రాజకీయాలు వదిలేసి.. ఇంట్లోనే కూర్చుంటానని స్పష్టం చేశారు. రుణమాఫీ జరిగిందని నువ్వు చెప్పింది నిజమైతే కొడంగల్‌లో ఏ ఒక్క గ్రామంలో అయినా చర్చ పెడదామని కేటీఆర్ సవాలు విసిరారు. కొడంగల్‌లో మాత్రమే కాదని.. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో చాలా ఊర్లు తిరిగి.. ఈ పచ్చి మోసాన్ని ఎండగడతామని స్పష్టం చేశారు. దమ్ముంటే ముఖ్యమంత్రి తన సవాలును స్వీకరించాలని అన్నారు. కొడంగల్‌లో కాకుంటే ఉమ్మడి పాలమూరులోని ఏ నియోజకవర్గంలో అయినా చర్చకు రెడీనా అని తెలిపారు. నీ సొంతూరు కొండరెడ్డిపాలెంలో అయినా సరే వంద శాతం రుణమాఫీ జరిగిందని రుజువు చేయాలని సవాలు విసిరారు. సగం కూడా రుణమాఫీ చేయకుండా వంద శాతం చేశామని చెప్పుకోవడం సంపూర్ణంగా దిగజారడమే అని కేటీఆర్ మండిపడ్డారు. రుణమాఫీ కాలేదని చాలామంది రైతులు ఆందోళనలో ఉంటే.. సంబరాలు చేసుకుంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని మండిపడ్డారు. రైతు రుణమాఫీ పచ్చి మోసం, దగా అని పునరుద్ఘాటించారు. రైతులను మోసం చేసినందుకు ముఖ్యమంత్రి మీద చీటింగ్ కేసు పెట్టాలని రైతులకు పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్‌లో రంకెలు వేస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కొండల్ రెడ్డి ఆస్ట్రేలియా పర్యటన విజయవంతమైనట్లు ఉంది.. అదే రేవంత్ అమెరికా టూర్ ఆ స్థాయిలో వర్కవుట్ అయినట్టు లేదు.. దీంతో ఫ్రస్టేషన్ పెరిగిపోయిందని అన్నారు. పైగా రేవంత్ రెడ్డి లేని టైమ్‌లో తిరుపతి రెడ్డి ప్రచారం కూడా బాగానే జరిగిందని చెప్పారు. కుటుంబంలో మిగతా సభ్యులు దూసుకెళ్తున్నారనే బాధనా? తాను లేనప్పుడు భట్టి చాలా తిరిగారని భయమో? అధిష్ఠానం ఏదైనా అదిలిస్తుందేమోనని భయమో తెలియదు గానీ.. మొత్తానికి ఆ ఫ్రస్టేషన్‌లో రంకెలు వేస్తున్నారని ఎద్దేవా చేశారు. పంద్రాగస్టుకు స్పీచ్ ఇచ్చిన రేవంత్ రెడ్డి భాక్రానంగల్ ప్రాజెక్టు తెలంగాణలో ఉందని చెప్పారని కేటీఆర్ అన్నారు. ఈ విషయం తమకు తెలియక.. పిచ్చోళ్లలెక్క ఇన్ని రోజులు ఉత్తర భారతదేశానికి వెళ్లామని ఎద్దేవా చేశారు. ఇంత గొప్ప ముఖ్యమంత్రిని ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి మాటలు చూస్తుంటే ఆయన మానసిక సంతులనం మీద అనుమానం కలుగుతుందని కేటీఆర్ అన్నారు. పాపం ఆయనకు ఏదో అయినట్టు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిని వెంటనే వైద్యులకు చూపించాలని ఆయన కుటుంబసభ్యులకు సూచించారు. పిచ్చోడి చేతిలో రాయిలా మారితే రాష్ట్రానికి ప్రమాదమని అన్నారు. రేవంత్‌కు సంబంధించిన అన్ని విషయాలు ఒక్కొక్కటిగా బయటపడుతుండటంతో ఆయనలో అసహనం, ఫ్రస్టేషన్ పెరిగిపోయిందని విమర్శించారు. దీంతో తిట్లు, బూతులు మాట్లాడుతున్నారని అన్నారు. లాగులో తొండలను తోలుతా, చెట్టుకు కట్టేస్తా, చంపేస్తా, నరికేస్తా, ఏట్ల దుంకు, గుడ్లతో గోలీలు ఆడుతా అనే మాటలు మానేయాలని రేవంత్‌కు సూచించారు.

నువ్వు కాదు.. సెక్యూరిటీ లేకుండా వెళ్తే రైతులే నిన్ను ఫుట్‌బాల్ ఆడతారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి దివాళాకోరు రాజకీయాలకు పాల్పడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. పంద్రాగస్టు లోపు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని హరీశ్‌రావు అన్నారని గుర్తుచేశారు.

రుణమాఫీ జరిగింది హరీశ్‌రావు అర్జెంట్‌గా రాజీనామా చెయ్యి అని చిల్లరగాళ్లు పోస్టర్లు పెట్టారని అన్నారు. రుణమాఫీ ఎక్కడ జరిగిందో చెప్పించాలని సవాలు విసిరారు. ఒక విజన్ లేదు, విధానం లేదు, డొల్ల మాటలు, కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారని అన్నారు.

## వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న
# లైన్ మెన్ ఐలయ్య దంపతులు



**మొగుళ్లపల్లి, ఆగస్టు 16, (తెలంగాణ కిరణం విలేకరి):** శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా విద్యుత్ శాఖ లైన్ మెన్ బోగి ఐలయ్య దంపతులు వరలక్ష్మి వ్రతం నిర్వహించి అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లైన్ మెన్ ఐలయ్య దంపతులు మాట్లాడుతూ హిందూ మహిళలు తమ సౌభాగ్యాన్ని కాపాడుకోవడానికి తగిన మార్గాన్ని ఉపదేశమించమని పార్వతి దేవి పరమశివుడిని కోరగా వరలక్ష్మి వ్రతం గురించి పరమశివుడు వివరించగా ప్రతి ఏడాది ముత్తైదువులందరూ ఈ వ్రతాన్ని ఆచరించుకోవాలని తెలిపాడని, నానుడి అష్టలక్ష్మి ఆరాధన ఎంత ఫలన్నిస్తుందో వరలక్ష్మి వ్రతం కూడా అంతే ఫలాన్నిస్తుందని దార్మిక గ్రంధాలు పేర్కొంటున్నాయని వారు తెలిపారు.

# మెట్టుపల్లిలో సామూహిక వరలక్ష్మి వ్రతం



మొగుళ్లపల్లి, ఆగస్టు 16, (తెలంగాణ కిరణం విలేకరి): అత్యంత భక్తిశ్రద్ధలతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మెట్టుపల్లి గ్రామంలోని శ్రీ భక్తాభయాంజనేయ స్వామి దేవాలయంలో గ్రామంలోని మహిళలంద రూ సామూహికంగా వరలక్ష్మీ వ్రతంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పెండెం రాజేందర్ మాట్లాడారు. దేవాలయాన్ని గత 13 సంవత్సరాల క్రితం నిర్మించుకొని ప్రతి సంవత్సరం శ్రావణ శుక్రవారం రోజున గ్రామంలోని మహిళలందరూ కలిసి మూల విరాట్ ఆంజనేయస్వామి, గణపతి, నవ గ్రహములకు మరియు శ్రీ మహాలక్ష్మి, భూలక్ష్మి, బొడ్రాయి దేవతలకు ప్రత్యేకంగా అర్చనలు, అభిషేకాలు, పూజలు చేసి వరలక్ష్మీ వ్రతాన్ని శాస్త్రోక్తంగా వేద పండితులైన బ్రాహ్మణుల చేత నిర్వహిస్తారన్నారు. ఘనంగా నిర్వహించే ఈ వరలక్ష్మీ వ్రతంలో చిన్న పెద్ద అనే తేడా లేకుండా గ్రామస్తులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు తుమ్మ కృష్ణమూర్తి, గ్రామ పురోహితులు కలకుంట్ల రంగాచార్యులు, దేవాలయ మాజీ చైర్మన్ తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి "తులసి మాత భజన బృందం," లలిత మాత కోలాట బృందం, మహిళలు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భారతరత్న అటల్ బిహారి వాజ్పేయి 6వ వర్ధంతి
## - ఘనంగా నివాళులు అర్పించిన బిజెపి మహిళ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమారపు లావణ్య



**(గోదావరిఖని) ఆగస్టు 16 తెలంగాణ కిరణం విలేకరి:** మాజీ ప్రధాని, భారత రత్న, అటల్ బిహారీ వాజ్పేయి 6వ వర్ధంతి సందర్భంగా స్థానిక శివాజీ నగర్ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి వారికి నివాళులర్పించడం జరిగింది, వారి యొక్క సేవలను గుర్తుచేసుకున్నారు బీజేపీ స్థాపించి తరువాత 2 సీట్లు నుంచి 300 పైన సీట్లు సాధించి ,బీజేపీ ని బలోపేతం చేయినటువంటి గొప్ప వ్యక్తి అని, 3 సార్లు ప్రధానమంత్రి గా ప్రజాసంక్షేమ పథకాలు ఉచిత బడులు,ఉచిత వైద్యం లాంటి కారిక్రము కు శ్రీకారం చుట్టినటువంటి గొప్ప వ్యక్తి అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమారపు లావణ్య, బిజెపి రాష్ట్ర నాయకులు సోమారపు అరుణ్ కుమార్ , బిజెపి సీనియర్ నాయకులు సులువా లక్ష్మీనరసయ్య , మాజీ కార్పొరేటర్ కోదాటి ప్రవీణ్ , సీనియర్ నాయకులు సునీల్ కుమార్, సురేష్ పటేల్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరామకృష్ణ, అరవింద్ యాదవ్, గాలిపెల్లి సంపత, శ్రావణ్, రాయనర్సు, అజయ్, శివ, రాకేష్, సురేందర్‌లు పాల్గొన్నారు.


# నూతన గృహప్రవేశ కార్యక్రమానికి
## ముఖ్యఅతిథిగా హాజరైన అలంపూర్
## బిఆర్ఎస్ యువజన నాయకులు ఆర్.కిషోర్

**అల్లంపూర్, ఆగస్టు 16, (తెలంగాణ కిరణం):** కర్నూల్ జిల్లా పరిధిలోని పంచాలింగల గ్రామానికి చెందిన డేవిడ్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభిం చి వారికి శు భాకాంక్షలు తెలియజేసారు వారు శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, వెంకట్రాములు, విజయ్, నాగన్న పాల్గొన్నారు



## త్యాగధనుల పోరాటాల ఫలితమే..
# "దేశానికి స్వాతంత్ర్యం"
## - ప్రజాసంఘాల జాతీయ నాయకుడు పోలాడి రామారావు

**కరీంనగర్, ఆగస్టు 16, (తెలంగాణ కిరణం విలేకరి):** భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్ర ఎంతో విశిష్టమైనదని, మన జాతి పిత మహాత్మా గాంధీ.లాలా లాజపతిరాయి, బిపిన్ చంద్రపాల్, బాల గంగాధర తిలక్, భగత్ సింగ్. ఆజాద్ చంద్రశేఖర్,పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభాయ్ పటేల్, లాల్ బహదూర్ శాస్త్రి, గోపాల కృష్ణ గోఖలే, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ లాంటి ఎందరో త్యాగ ధనుల పోరాట ఫలితంగా బ్రిటిష్ పాలకుల కబంధ హస్తాల నుంచి మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని, రైతు ప్రజాసంఘాల జాతీయ నాయకుడు పోలాడి రామారావు అన్నారు.జిల్లా కేంద్రంలో సమాఖ్య కార్యాలయ ఆవరణలో నిర్వహించిన 78వ దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పోలాడి రామారావు పాల్గొని జాతీయజెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలాడి రామారావు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య సాధన కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ఎందరో స్వాతంత్ర్య సమర యోధులను,, త్యాగ మూర్తులను, రాజ్యాంగ నిర్మాతలను ఈ సందర్భంగా స్మరించుకుందాం వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సాధనకు పోరాడిన త్యాగధనులందరికీ జోహార్లు అర్పిస్తూ దేశ సమైక్యతకు మనమందరం పాటు పడాలని పోలాడి రామారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



# పెబ్బేరులో కేటీఆర్ దిష్టిబొమ్మ "దగ్ధం"

**పెబ్బేరు, ఆగస్టు 16, (తెలంగాణ కిరణం):** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పట్ల మహిళలను కించపరుస్తూ బస్ లలో బ్రేక్ డాన్సులు, రికార్డింగ్ డాన్స్ లు చేయండి అంటూ అత్యంత ఆవహేళనగా మహిళల పట్ల ఇంత అవమాన కరంగా మాట్లాడి మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిన కేటీఆర్ వైఖరిని నిరసిస్తూ పెబ్బేరు మాజీ సర్పంచ్ అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్, ఆధ్వర్యంలో శుక్రవారం సుభాష్ చౌరస్తాలో కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ నిరసన కార్యక్రమాలలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహిళల ఉచిత బస్ అనుచిత వ్యాఖ్యలను చేసిన కేటీఆర్ పై చర్యలు తీసుకోని మహిళ లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, గంధం రాజశేఖర్,కౌన్సిలర్ అక్కమ్మ, భారత్ గౌడ్, మాజీ సర్పంచ్ సురేధన్ గౌడ్, బుర్రమోని రాముల యాదవ్, భాను ప్రకాష్ రెడ్డి, సత్యనారాయణ, షకీల్, దయాకర్ రెడ్డి, శివ సాయి, దాబా సత్తి, నరసింహ నాయుడు, మలపల్లి రామన్ గౌడ్ రాము, శివ, నరసింహ గౌడ్, వెంకటయ్య గౌడ్, సాయి గౌడ్, బాల గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# చదువుల తల్లి సిరికి రావి కంటి
# అంజయ్య విజయలక్ష్మి దంపతుల చేయూత..!

## - 26వ వివాహ మహోత్సవం సందర్భంగా పుణ్య కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎన్టిపిసి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రావికంటి అంజయ్య విజయలక్ష్మి దంపతులు
## - డయాలసిస్ పేషెంట్ చదువుల తల్లి సిరికి 5000 రూపాయల చెక్కు అందజేత

**(గోదావరిఖని) ఆగస్టు 16 తెలంగాణ కిరణం విలేకరి:** 26వ పెళ్లిరోజు సందర్భంగా చదువుల తల్లి సిరికి ఆర్థిక సహాయం అందించి పుణ్యకార్యానికి పూనుకున్న ఎన్టిపిసి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రావికంటి అంజయ్య- విజయలక్ష్మి దంపతులు.ఎన్టిపిసి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రావికంటి అంజయ్య- విజయలక్ష్మి దంపతుల 26వ పెళ్లిరోజు సందర్భంగా శుక్రవారం చదువుల తల్లి సిరికి ఆర్థిక సహాయం అందించి పుణ్య కార్యానికి పూనుకున్నారు. రామగుండం కార్పొరేషన్ 3వ డివిజన్ జంగాల పల్లిలో నివాసముండే కూనారపు పోశం - వెంకటలక్ష్మి దంపతుల పెద్ద కూతురు సిరి చదువుల్లో రాణిస్తూ అండగా అనారోగ్య సమస్య తనను వెంటాడుతూ వస్తుంది. ప్రభుత్వ కళాశాలలో చదివిన సిరి ఇంటర్లో సీఈసీ లో 927 మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలిచింది. అయితే సిరి ఆటో ఇమ్యూన్ వ్యాధిన బారినపడి రెండు కిడ్నీలు పనిచేయకపోవడంతో వైద్యుల సలహా మేరకు వారానికి రెండు సార్లు డయాలసిస్ చేయిస్తున్నారు. కాగా సిరి అనారోగ్యం తల్లిదండ్రులకు భారంగా మారడంతో చదువుల తల్లి సిరికి సహాయం అందిచేవారి కోసం ఎదురుచూస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎన్టీపీసీ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రావికంటి అంజయ్య- విజయలక్ష్మి దంపతులు తమ 26వ పెళ్లిరోజున ఎలాంటి వేడుకలు చేసుకోకుండా చదువుల తల్లి సిరికి 5 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుల్లో రాణిస్తున్న సిరికి చిన్నతనంలోనే రెండు కిడ్నీలు పనిచేయకపోవడం భాదకరమని అన్నారు. ఆ భగవంతుని కృపతో దాతల సహకారంతో సిరి మళ్ళీ ఆరోగ్యం కుదుటపడాలని కోరుకున్నారు. ఈ ప్రాంత దాతలు సిరికి ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు రావాలని కోరారు. సాయం అందించేవారు గూగుల్ పే నంబర్ 99590 59795 కు చేయాలని సిరి తండ్రి పోశం వేడుకుంటున్నారు.




## జోగులాంబని దర్శించుకున్న
# సీఎం సోదరుడు జగదీశ్వర్ రెడ్డి



జోగులమ్మ గద్వాల, ఆగస్టు 16, (తెలంగాణ కిరణం): అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవది తెలంగాణ రాష్ట్రంలో ఏకైక శక్తిపీఠం అలంపురం శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయా న్ని శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహోదరుడు ఎనుముల జగదీశ్వర్ రెడ్డి సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ ఈవో పురంధర్ కుమార్ అర్చకులు ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు చేయించారు. అనంతరం అమ్మవారి శేష వస్త్రాలు జ్ఞాపికను బహుకరించారు.

## నూతన ఎమ్మెల్సీ కోదండరామ్ కలిసి
## అభినందనలు తెలిపిన ఆలూరు ప్రకాష్ గౌడ్

**జోగులాంబ గద్వాల, ఆగస్టు16 (తెలంగాణ కిరణం):** టీజెఎస్ సమాచార ప్రతినిధి: తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం శుక్రవారం హైదరాబాదులో నూతన ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం అనంతరం తెలంగాణ జోగులాంబ గద్వాల జిల్లా టీజేసి జిల్లా కన్వీనర్ ఆలూరు ప్రకాష్ గౌడ్ కోదండ రామ్ కలిసి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణరాష్ట్ర సాధనకు సబండ వర్గాలను ఏకం చేసి కోదండరాం అలుపు ఎరుగని పోరాటం చేశారని ఇలాంటి ఉద్యమం మేధావులు పెద్దల సభలో ఉంటే పేదలకు న్యాయం జరుగుతుందని ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి సమస్యల పరిష్కారానికి ఒక వేదిక ఉంటుందని ప్రొఫెసర్ కోదండరాం సార్ ను గౌరవించి ఎమ్మెల్సీ అవకాశ ఇచ్చినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.



## కర్ణాటకలోని తుంగభద్ర డ్యామ్‌ను
## సందర్శించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



**అలంపూర్ ఆగస్టు 16 (తెలంగాణ కిరణం )** తాలూకా వేసవికాలంలో %=ఞా% ద్వారా అలంపూర్ రైతులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ముందస్తుగా తుంగభద్ర డ్యామ్ దగ్గర కొట్టుకుపోయిన సెటర్ యొక్క మరమ్మతుల గురించి అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అడిగి తెలుసుకున్నారు. కర్ణాటక హౌసింగ్ మినిస్టర్ జమీర్ అహ్మద్ ఖాన్ మరియు కంప్లీ ఎమ్మెల్యే గణేష్ అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు గారు కలిసి తుంగభద్ర డ్యాము సందర్శించారు డ్యామ్ సెట్టర్ ను తొందరగా మరమ్మతు చేయాలని దాని ద్వారా నీటి వృధా కాకుండా ఉంటుందని ఎమ్మెల్యే అన్నాడు దీనికి తుంగభద్ర డ్యామ్ ప్రాజెక్ట్ ఎస్ఇఇ శ్రీకాంత్ రెడ్డి మరియు డీఇఇ జ్ఞానేశ్వర్ అలంపూర్ ఎమ్మెల్యేకి వివరించారు. దీనికి 5 ఎలిమెంట్లు ఉంటాయని ఒక ఎలిమెంట్ పొడవు 4 అడుగులు 60 అడుగులు వెడల్పు ఉంటాయని 5 ఎలిమెంట్లు పెట్టి నీటిని వృధా కాకుండా చేస్తామని ప్రస్తుతానికి మూడు ఎలిమెంట్లు పెట్టామని మిగతా రెండు ఈరోజు రాత్రి లేదా ఉదయానికల్లా పూర్తి చేస్తామని తెలిపారు ఇప్పటివరకు ప్రస్తుతం నీటిమట్టం 71 టిఎంసి అని గేటు కొట్టుకుపోవడం ద్వారా 34 టీఎంసీల నీరు వృధాగా కిందికి వెళ్ళాయని ఈ ఐదు ఎలిమెంట్లు పెట్టడం ద్వారా నీటిని వృధా కాకుండా చేయవచ్చని అన్నారు ఇప్పటివరకు ఇన్ఫ్లో27000 క్యూసెక్కులు ఔట్ ఫ్లో 65000 క్యూసెక్కులు ఉందని ఇన్ఫ్లోకన్నా అవుట్ ఫ్లో ఎక్కువ పోతుందని దీని ద్వారా అల్లంపూర్ ఆర్డీఎస్ రైతులకు ఇబ్బంది కలుగుతుందని అలంపూర్ ఎమ్మెల్యే అన్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ 5 ఎలిమెంట్లు పెట్టడం ద్వారా ఆర్డీఎస్ కు వేసవి కాలంలో పుష్కలంగా నీరు అందే విధంగా చేసి నీటిని విడుదల చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈరోజు ఉదయం అలంపూర్ తాలూకాలోని రైతు సంఘం అధ్యక్షులు మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు వావిలాల రంగారెడ్డి ఐజ మాజీ జెడ్పిటిసి హనుమంతు శ్రీనివాస్ రెడ్డి గజేంద్ర రెడ్డి సంకాపురం రాముడు కొంకల శేఖర్ రెడ్డి మాజీ జడ్పిటిసిలు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచ్లు రైతు సంఘం నాయకులు పర్యవేక్షించారు. కొట్టుకుపోయిన షట్టర్ ను తొందరగా మరమ్మతు చేసి నీటిని వృధా కాకుండా రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చేస్తామని ఎమ్మెల్యే విజయుడు అధికారులు హామీ ఇచ్చారు.

### సోదరభావం, పవిత్రతే
# రక్షాబంధన్ సందేశం
**- బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు**



హుజూరాబాద్, ఆగస్టు 16, (తెలంగాణ కిరణం విలేకరి): ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెదలాలనే సందేశాన్ని తెలియజేయడమే రక్షాబంధన్ ఉద్దేశ్యమని బ్రహ్మకుమారీలు కల్పన, శ్రీవాణి అన్నారు. శుక్రవారం రాఖీ పండగ విశిష్టతను వివరిస్తూ పట్టణంలో హెడ్ పోస్ట్ ఆఫీస్ లో పలువురికి రాఖీలు కట్టారు. రాఖీ యొక్క విశిష్టతను తెలియజేస్తూ అక్కా చెల్లెలు, అన్నదమ్ముల బంధం గురించి వివరించారు. అనంతరం వారు మాట్లాడారు. సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమైన మన దేశంలో ప్రతి పండుగ పరమాత్ముని అవతరణ, దివ్య కర్తవ్యాన్ని సూచిస్తుందన్నారు. రక్షణ అంటే విలువలను పెంపొందించుకోవడం, మనం ఏర్పరచుకున్న విలువలను కాపాడుకుంటూ జీవించడం అన్నారు. పరస్పర మాటలు, దృష్టి స్వభావ సంస్కారాలు నిష్కల్మషంగా ఉండాలనే రాఖీ కట్టి మిఠాయి తినిపిస్తారని తెలిపారు. ప్రజలందరూ పరమాత్ముని యందు సంపూర్ణ నిష్ఠ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, రాజయ్య, ఈశ్వరయ్య, నిరంజన్, హుజురాబాద్ పోస్ట్ మాస్టర్ యు మహేందర్, రాజు, వేణు, శ్రీనివాస్, సందీప్, గౌరవ్, అనిల్, తిరుపతి నాయక్, హరీష్, సతీష్, స్వామి, రాజేష్, అపూర్వ, రాము, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరులో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి వినతిపత్రం
- **ఆలేరును రెవిన్యూ డివిజన్, ఆలేరులో నూతన రైల్ల నిలుపుదల చేయాలి**
- **ఆలేరు అఖిల పక్ష కమిటీ**



**యాదాద్రి భువనగిరి, ఆగస్టు16, (తెలంగాణ కిరణం ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా నియోజకవర్గం కేంద్రమైన ఆలేరు పట్టణం లోని వైఎస్ఎన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వవిప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు రెవిన్యూ డివిజన్ సాధన కోసం తమ వంతు కృషి చేయాలని అఖిలపక్ష కమిటీ తరపున వినతి పత్రం ఇవ్వడం జరిగినది. అదేవిదంగా నియోజకవర్గంకేంద్రమైన ఆలేరు పట్టణ మున్సిపల్ పరిధిలోని రైల్వే స్టేషన్‌లో ఎక్స్ ప్రెస్ రైల్ల హాల్టింగ్, 1) దక్షిణ ఎక్స్ ప్రెస్ 2)మచిలీపట్నం ఎక్స్ ప్రెస్ 3)పద్మావతి ఎక్స్ ప్రెస్ 4) పుష్పుల్ రెండవ ట్రిప్ ఆలేరులో నిలుపుదల కోసం తమ వంతు కృషి చేయాలని అఖిలపక్ష కమిటీ తరపున రెండవ వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పసుపు నూరి వీరేశం, కో కన్వీనర్లు రాచకొండ జనార్ధన్, మొరిగాడి చంద్రశేఖర్,మంచన మల్లేశం,చెక్క వెంకటేష్,ఎండి, సలీం కామిటికారి అశోక్, సముద్రాల సత్యం,కెమిడి ఉప్పలయ్య, కల్లెపు అడవయ్య,పంగ రవి, బాంబే రవి, బి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరును రెవిన్యూ డివిజన్‌గా చేయాలని కొత్తగుడెం ఎమ్మెల్యేకు వినతిపత్రం
**- ఆలేరు అఖిల పక్ష కమిటీ**



యాదాద్రి భువనగిరి, ఆగస్టు 16, (తెలంగాణ కిరణం ప్రతినిధి):యాదాద్రి భువనగిరి జిల్లా నియోజకవర్గం కేంద్రమైన ఆలేరు పట్టణం లోని దినేష్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం సిపిఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు ఆలేరు అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు రెవిన్యూ డివిజన్ సాధన కోసం తమ వంతు కృషి చేయాలని అఖిలపక్ష కమిటీ తరపున వినతి పత్రం ఇవ్వడం జరిగినది. అదేవిదంగా నియోజక వర్గం కేంద్రమైన ఆలేరు పట్టణ మున్సిపల్ పరిధిలోని సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేయాలని అఖిలపక్ష కమిటీ తరుపున వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ పసుపు నూరి వీరేశం, కో కన్వీనర్లు రాచకొండ జనార్ధన్, మొరిగాడి చంద్రశేఖర్,మంచన మల్లేశం,చెక్క వెంకటేష్,ఎండి, సలీం కామిటికారి అశోక్, సముద్రాల సత్యం,కెమిడి ఉప్పలయ్య, కల్లెపు అడవయ్య,పంగ రవి, బాంబే రవి, బి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎం ఏ ఎజాస్ ను సన్మానించిన తోపుడు బండ్ల యూనియన్



యాదాద్రి భువనగిరి, ఆగస్టు 16, (తెలంగాణ కిరణం ప్రతినిధి):యాదాద్రి భువనగిరి జిల్లా నియోజకవర్గం కేంద్రమైన పట్టణలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆలేరు పట్టణ అధ్యక్షుడు ఎంఏ. ఎజాస్ జన్మదినం సందర్బంగా ఆలేరు విఘ్నేశ్వర యూనియన్ తోపుడు బండ్లకమిటీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కార్య క్రమంలో భాగంగా కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం ఎజాస్ కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తోపుడు బండ్ల పండ్ల వ్యాపారుల కమిటీ ఆలేరు అధ్యక్షుడు యాట రాము, కమిటీ నాయకులు బరిగె శ్రీనివాస్, కటకం రవి, బొద్దుల శ్రీనివాస్, చాగంటి ఎల్లయ్య, జ్యూస్ శ్రీను,భీమగాని ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలి
**- మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు**



ఇల్లందకుంట, ఆగస్టు 16 (తెలంగాణ కిరణం విలేఖరి) : గురువారం రోజున, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్, మహిళల పై చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా, రామారావు మాట్లాడుతూ, తెలంగాణ ఆడపడుచులు పౌరుషానికి నిదర్శనమైనటువంటి మాతృ మూర్తులను, ఆదర్శమూర్తులను పట్టుకొని, ప్రభుత్వం మహాలక్ష్మి స్కీం లో భాగంగా, ఫ్రీ బస్సులలో బ్రేక్ డాన్సులు, రికార్డ్ డాన్స్ చేసుకోండి అని అనడం సభ్య సమాజం తలదించుకునే లాగా కేటీఆర్ మాట్లాడారు. తెలంగాణలోని ఆడపడుచులు అందరూ దీనికి నిరసనగా, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులను, నాయకులను, కేటీఆర్ ని ఎక్కడికి అక్కడ అడ్డుకుంటామని హెచ్చరించడం జరిగింది. విదేశాలకు వెళ్లి బ్రేక్ డాన్స్ లు, రికార్డింగ్స్ చేసిన ఘనత కేటీఆర్ ది. కేటీఆర్ ట్విట్టర్ పిట్ట. ట్విట్టర్లో క్షమాపణలు చెప్పడం కాదు. బహిరంగంగా మహిళలకు క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. అలా చెప్పకపోతే, తెలంగాణ మహిళల చేతుల్లో కేటీఆర్ కు మరియు బిఆర్ఎస్ పార్టీ కీ తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. అలాగే ఆగస్టు 15 తారీకు లోపల రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని, గతంలో హరీష్ రావు సవాల్ చేసిన నేపథ్యంలో, దమ్ముంటే వెంటనే రాజీనామా చేయాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాము. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2 లక్షల రుణమాఫీ చేస్తామని, చెప్పిన మాట చెప్పినట్టుగా, మాట తప్పకుండా హామీ నెరవేర్చడం జరిగింది. 2004 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రాష్ట్రవ్యాప్తంగా రైతు రుణమాఫీ, అలాగే 2009లో దేశవ్యాప్తంగా రైతు రుణమాఫీ, 2024లో తెలంగాణలో 2 లక్షల రూపాయలు రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో రుణమాఫీ చేసినటువంటి పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ. రైతుల పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాటిస్తే చేసి తీరుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో, జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ బండి మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, గొడిశాల పరమేష్, భోగం సాయి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మూడు రోజులు మార్కెట్‌కు సెలవు




**జమ్మికుంట, ఆగస్టు 16 (తెలంగాణ కిరణం విలేఖరి) :** జమ్మికుంట పత్తి మార్కెట్ లో, శుక్రవారం రోజున, 03 వాహనాలలో, 35 క్వింటాళ్లు విడి పత్తిని రైతులు విక్రయానికి తీసుకువచ్చారు. గరిష్ట ధర రూ. 7,250, మాడ్రన్ ధర రూ. 7,150, కనిష్ట ధర రూ. 6,950 గా నమోదైనట్లు కార్యదర్శి పేర్కొన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. శనివారం రోజున మార్కెట్ యార్డ్ కు సెలవు. ఆదివారం మార్కెట్ కు సాధారణ సెలవు. సోమవారం రోజున రాఖీ పౌర్ణమి పండగ సందర్భంగా మార్కెట్ యార్డ్ కు సెలవు. మంగళవారం రోజున ప్రారంభం అవును అని, మార్కెట్ కార్యదర్శి ఆర్ మల్లేశం తెలిపారు.

# మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలి
**- లైఫ్ స్కిల్ అకాడమీ ప్రెసిడెంట్ చిన్మయ**



**(గోదావరిఖని) ఆగస్టు 16 తెలంగాణ కిరణం విలేకరి:** మహిళలు స్వయంకృషితో ఆర్థికంగా ఎదుగుతూ కుటుంబానికి సహాయ సహకారాలు అందించాలని లైఫ్ స్కిల్ అకాడమీ ప్రెసిడెంట్ చిన్మయ దాస్ అన్నారు, శుక్రవారం రోజున ఎన్ టి పి సి , సి ఎస్ ఆర్ సిడి ఆధ్వర్యంలో 50 మంది మహిళలకు టైలరింగ్ మరియు బ్యూటిషన్ లో మూడు నెలల పాటు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా మహిళా సాధికారత లక్ష్యంతో ఎన్టిపిసి ప్రాజెక్టు పరిధిలోని 50 మంది మహిళలకు మూడు నెలల పాటు ఉచిత శిక్షణ అందజేస్తున్నామని అన్నారు ప్రతి మహిళ ఆర్థికంగా ఎదుగుదల సాధించేందుకు కృషి చేయాలని కోరారు అదేవిధంగా ఎన్ టి పి సి ఎస్ ఆర్ ఆధ్వర్యంలో కొనసాగిన బాలికా సాధికారత కార్యక్రమంలో శిక్షణ పొందిన బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ బాలికలు పదవ తరగతి వరకు చదివి మానేయకూడదని మరింత ఉన్నత స్థాయి ఎదిగేందుకు చదువులు కొనసాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ ఎ జి యం బిజయ్ కుమార్ సిగ్దర్, మహిళా కమిటీ సభ్యులు జోష్ణ త్రిపాటి, రూప సింగ్ రాయి తో పాటు పలువురు పాల్గొన్నారు.

# రావుస్ స్కూల్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




(గోదావరిఖని) ఆగస్టు 16 తెలంగాణ కిరణం విలేకరి: స్వాతంత్ర దినోత్సవంలో భాగంగా రావుస్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ గౌరవ శ్రీ పోలసాని ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు ఎన్టిపిసి బ్రాంచ్ అన్నపూర్ణ కాలనీ రావుస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో గురువారం స్కూల్ ప్రిన్సిపల్ సాధన మేడం జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పిల్లల నృత్యాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసిలో వ్యాపార సంస్థల బంద్



(గోదావరిఖని) ఆగస్టు 16 తెలంగాణ కిరణం విలేకరి: బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులపై హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం రోజు తలపెట్టిన బంద్ ప్రశాంతంగా కొనసాగింది, ఎన్ టి పి సి పరిధిలోని వ్యాపార వాణిజ్య సంస్థలు ఉదయం నుండి సాయంత్రం వరకు బందు పాటించండి ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక నాయకులు మిట్టపల్లి సతీష్ కుమార్ బండి అనిల్ బండి తిరుపతి రావికంటి ప్రసాద్ సత్యనారాయణ పల్లికొండ నర్సింగ్ తగురం నాగరాజు సంపత్ చౌదరి తో పాటు ఎన్టిపిసి యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ జన్మదిన వేడుకలు
**- ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం**



**(గోదావరిఖని) ఆగస్టు 16 తెలంగాణ కిరణం విలేకరి:** రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ జన్మదిన వేడుకలను 48వ డివిజన్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు నీలావతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే రాష్ట్ర జన్మదిన పురస్కరిం చుకొని ఎమ్మెల్యే చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రవి కిరణ్ 41వ డివిజన్ గాంధీనగర్ విజయలక్ష్మి వంగర శారద మల్లమ్మ భాగ్య సరస్వతి కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో అడ్డాల వద్ద ఎమ్మెల్యే
# రాజ్ ఠాకూర్ జన్మదిన వేడుకలు
**- ముఖ్య అతిథిగా విచ్చేసి కేక్ కట్ చేసిన ఆటో యూనియన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్**



**(గోదావరిఖని) ఆగస్టు 16 తెలంగాణ కిరణం విలేఖరి:** రామగుండం నియోజకవర్గ పరిధిలోని ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ జన్మదిన సందర్భంగా పలుచోట్ల కేక్ కట్ చేస్తూ జన్మదిన వేడుకలు ఘనంగా జరపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం నియోజకవర్గం ఆటో యూనియన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ విచ్చేసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మడిపెల్లి మల్లేష్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే దిశగా రాజ్ ఠాకూర్ కి శక్తిని ప్రసాదించాలని భగవంతుని కోరుకుంటున్నానని అదే మాదిరిగా గత 30 సంవత్సరాల నుండి ప్రజాసేవకే జీవితాన్ని అంకితం చేస్తూ ప్రజల పట్ల పోరాటం చేస్తూ ప్రజల న్యాయం కోసం హక్కుల కోసం పోరాటం చేస్తూ ముందుకు వచ్చిన నాయకున్ని ఈరోజు రామగుండం నియోజకవర్గ ప్రజలు భారీ ఎత్తున ఓట్లేసి గెలిపించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ రామగుండం నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు మరియు ఇతర నాయకులు సహకరించా లని కోరుతూ గత పాలకులు నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రాంతం వెనుకబడిపోయింది, శుక్రవారం రోజు పుట్టినరోజు జరుపుకుంటున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్న మీరు మీ కుటుంబం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని మనస్సు పూర్తిగా ఆ భగవంతుని కోరుకుంటూ మీ అడుగుజాడల్లో ఎల్లప్పుడూ మేము ఉంటామని కోరుకుంటున్నాం ఎమ్మెల్యే జెన్మాదిన వేడుకల్లో పాల్గొన్నా ప్రతి యొక్క ఆటో సోదరులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని రామగుండం నియోజకవర్గం ఆటో యూనియన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ గౌరవ సలహా దారులు గట్ల రమేష్,కలువల సంజీవ్. ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి కాండే క్రిష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కె చోటు,అధికార ప్రతినిధి మధు తో పాటు వివిధ ఆటో అడ్డాల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి లు,డ్రైవర్ల, ఓనర్స్ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల దీక్షలు 14వ రోజు ఇళ్ల స్థలాలు సాధించే వరకు దీక్ష విరమింప చేసేదిలేదు : జర్నలిస్టులు



**జగిత్యాల :** ఇళ్ల స్థలాల సాధన కోసం జగిత్యాల జర్నలిస్టులు చేపట్టిన నిరసన దీక్ష 14వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా పలు సంఘాల నాయకులు దీక్ష శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. జర్నలిస్టుల న్యాయమైన కోరికలు ప్రభుత్వం వెంటనే తీర్చాలని కోరారు. సమస్య పరిష్కారమయ్యే వరకు తాము మద్దతు ఇస్తామని ప్రకటించారు. జగిత్యాల రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు దీక్షా చేపట్టిన జర్నలిస్టులకు తమ సంఘీభావం తెలుపుతూ 14వ రోజు దీక్షలను నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు. ఈ సందర్భంగా రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగు శ్రీనివాస్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులకు ప్రభుత్వం ఇళ్లస్థలాలు మంజూరు చేయకపోవడం శోచనీయమన్నారు. ప్రజా సేవ కోసమే పనిచేస్తున్న జర్నలిస్టుల న్యాయమైన కోరికను తీర్చే విధంగా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు జమాల్, తిరుపతి, శేఖర్, అబ్దుల్ సలాం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.ఈ దీక్షలో జగిత్యాల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

# దేవినేని అవినాష్‌కు పోలీసులు షాక్

**విజయవాడ :** విదేశాలకు వెళ్లాలని అనుకున్న వైసీపీ లీడర్ దేవినేని అవినాష్‌కు పోలీసులు షాక్ ఇచ్చారు. శంషాబాద్ విమానాశ్రయంలో నిలువరించారు. దీనిపై ఒక్కసారిగా రకరకాల వాదనలు కొనసాగుతున్నాయి. టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి చేసిన కేసులో ఆయన పేరు ఉంది. టీడీపీ ఆఫీస్‌పై దాడి కేసులో కీలక వ్యక్తిగా ఉన్న దేవినేని అవినాష్ గురువారం రాత్రి దుబాయ్ వెళ్లేందుకు ప్రయత్నించారు. ఆయన ఏ ఉద్దేశంతో వెళ్లాలనుకున్నారో తెలియడం లేదు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకోగాని ఈ సమాచారాన్ని శంషాబాద్ సెక్యూరిటీ సిబ్బంది మంగళగిరి పోలీసులకు అందించారు. విషయాన్ని తెలుసుకున్న మంగళగిరి పోలీసులు అవినాష్ విదేశాలకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వలేదు. ఆయన ప్రయాణానికి పర్మిషన్ లేదని అనుమతి ఇవ్వొద్దని శంషాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులకు సమాచారం చేరవేశారు. దీంతో ఫారెన్ ఫ్లైట్ ఎక్కేందుకు అవినాష్‌కు రెడ్ సిగ్నల్ పడింది. అధికారులు అనుమతివ్వకపోవడంతో ఆయన వెనక్కి వచ్చేశారు.

### పారిపోయే ప్రయత్నమన్న టీడీపీ సానుభూతిపరులు

టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో దేవినేని అవినాష్‌ను విచారించేందుకు పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఆయన కోర్టులకు వెళ్లి దీనిపై స్టే తెచ్చుకున్నారు. దీంతో ఆయన విదేశాలకు పారిపోతారనే అనుమానంతో లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారు. ఈ లుక్ అవుట్ అదేశాలు ఉండటంతో ఆయన్ని ఎయిర్‌పోర్టులో అధికారులు పట్టుకున్నారు. సమాచారన్ని లుక్ అవుట్ నోటీసులు ఇచ్చిన పోలీసులకు అందజేశారు. దీనిపై టీడీపీ సోషల్ మీడియా చాలా సీరియస్‌గా రియాక్ట్ అవుతోంది. దేవినేని అవినాష్ విదేశాలకు పారిపోయేందుకు ప్లాన్ చేశారని ట్రోల్ చేస్తోంది. ఆ విషయం తెలుసుకున్న పోలీసులు ఆ వ్యక్తి ప్లాన్ భగ్నం చేశారని అంటున్నారు.

### కోర్టు ఉత్తర్వులతో ఆగిన విచారణ

టీడీపీ సెంట్రల్ ఆఫీస్‌పై దాడి కేసులో సజ్జల రామకృష్ణారెడ్డి, తలశిల రఘు, అప్పిరెడ్డి, ఆళ్ల రామకృష్ణారెడ్డి, దేవినేని అవినాష్ పేర్లు ఎఫ్ఐఆర్‌లో ఉన్నాయి. దీనిపై కోర్టుకు వెళ్లిన వీళ్లంతా ఊరట పొందారు. మళ్లీ ఆదేశాలు వచ్చే వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని కోర్టు చెప్పింది. దీంతో వారిని విచారణకు పిలవకుండా కోర్టు ఆదేశాల కోసం పోలీసులు చూస్తున్నారు. 2021 అక్టోబర్ 19న గుంటూరు జిల్లా మంగళగిరిలోని టీడీపీ కేంద్రం కార్యాలయంపై దాడి జరిగింది. వైసీపీ నేతల ఆధ్వర్యంలోనే ఈ దాడులు జరిగాయని అప్పట్లో టీడీపీ పోలీసులకు ఫిర్యాదు చేసినా నాటి అధికారులు పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దాడిని సీరియస్‌గా తీసుకుంది. విచారణలో వేగం పెరిగింది. నాటి ఘటనపై సిట్ ఏర్పాటు చేసింది. ప్రస్తుతం సీనియర్ ఐపీఎస్ అధికారి ఆధ్వర్యంలో విచారణ సాగుతోంది. మరోవైపు మంగళగిరి పోలీసులు కూడా విచారణ స్పీడప్ చేశారు. రెండు వైపుల విచారణ వైసీపీ నేతలను పరుగులు పెట్టిస్తోంది. ఇప్పటికే దాడితో ప్రత్యక్ష సంబంధం ఉన్న వారిని అరెస్టు చేశారు. వారికి ఈ మధ్య బెయిల్ కూడా వచ్చింది. ఈ కేసులో సజ్జల రామకృష్ణారెడ్డి, తలశిల రఘు, అప్పిరెడ్డి, ఆళ్ల రామకృష్ణారెడ్డి, దేవినేని అవినాష్ పేర్లు ఎఫ్ఐఆర్‌లో ఉండటంతో కోర్టును ఆశ్రయించి ఊరట పొందారు.

# మహానగరంపై మత్తు మరక

**హైదరాబాద్ :** గంజాయి, డ్రగ్స్‌పై తెలంగాణ పోలీసులు ఉక్కుపాదం మోపినా సరే..! మహానగరంపై మత్తు మరక చెరిగిపోవడంలేదు. వారం రోజులుగా ఎక్కడో ఓ చోట పట్టుబడుతూనే ఉంది. తాజాగా మారోసారి డ్రగ్స్ పట్టుబడటం కలకలం సృష్టించింది. ఈసారి దొరికింది రాజస్థాన్‌కు చెందిన బడా గ్యాంగ్.మత్తును చిత్తు చేద్దాం.. డ్రగ్స్ రహిత తెలంగాణను సాధిద్దాం. ఈ స్లోగన్‌తో ఓవైపు తెలంగాణ సర్కార్ యుద్ధం చేస్తుంటే, మరోవైపు మత్తు ముఠాలు హద్దులు లేకుండా ప్రవర్తిస్తున్నాయి. ఎంతలా నిఘా పెట్టినా.. ఎన్ని వార్నింగ్‌లు ఇస్తున్నా.. ఎన్ని కేసులు పెడుతున్నా.. చివరాఖరకు చిప్ప కూడు పెడుతున్నా సరే.. కొందరి ప్రవర్తన మారడం లేదు. హైదరాబాద్‌లో వారం రోజులుగా నిత్యం ఎక్కడో ఓ చోట డ్రగ్స్ పట్టుబడుతూనే ఉంది. తాజాగా హైదరాబాద్ సైబర్ సిటి పరిధిలో మరోసారి డ్రగ్స్ కలకలం రేపింది.గచ్చిబౌలిలో ఎస్‌వోటీ పోలీసులు తనిఖీలు చేస్తుండగా డ్రగ్స్ తరలిస్తున్న స్మగ్లర్లు పట్టుబడ్డారని పోలీసలు? తెలిపారు. నిందితుల దగ్గర నుంచి 620 గ్రాముల హెరాయిన్ దొరికిందని పేర్కొన్నారు. పట్టుబడ్డ హెరాయిన్ విలువ మార్కెట్లో రూ. 4.34 కోట్లు ఉంటుందని వివరించారు. ఈమేరకు ఎస్‌వోటీ పోలీసులు ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు.రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి సమూలంగా నిర్మూలించేందుకు టాస్క్ ఫోర్స్, ఎస్‌వోటీ పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. బస్టాండ్, రైల్వే స్టేషన్, ఎయిర్‌పోర్టులతోపాటు ప్రధాన కూడళ్లలోనూ సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే వాహనాలను, అనుమానితులను ఆపి తనిఖీ చేస్తున్నారు. శు క్రవారంతెల్లవారుజామున ఎస్‌వోటీ పోలీసులు గచ్చిబౌలిలోని టెలికాంనగర్‌లో నిర్వహించిన సోదాల్లో డ్రగ్ స్మగ్లర్లు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. రాజస్థాన్ నుంచి హైదరాబాద్ మహానగరానికి డ్రగ్స్ రవాణా చేస్తున్నట్లు పోలీసలు గుర్తించారు. ఇందుకు సంబంధించి ఎనిమిది మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇందులో నలుగురు రాజస్థాన్‌కు చెందిన వారని పోలీసులు తెలిపారు.ఎక్కువ డబ్బులు సంపాదించాలనే అత్యాశతో చెడు మార్గాన్ని ఎంచుకుంటున్నారు కేటుగాళ్లు. విషయం తెలిసిన పోలీసులు పక్కా ప్రణాళికతో అక్కడకు చేరుకుని.. డ్రగ్ ఫెడ్లర్‌లకు విక్రయిస్తుండగా ఎనిమిది మందిని ఎస్‌వోటీ పోలీసులు పట్టుకున్నారు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా గంజాయిని విచ్చలవిడిగా వాడేస్తున్నారు. చెక్ పోస్ట్‌ల దగ్గర తనిఖీలు చేస్తుంటే, రోజూ గంజాయి వాసన కంపు కొడుతోంది.

# తుంగభద్ర గేటు ఏర్పాటు

**కర్నూలు :** కర్ణాటకలోని తుంగభద్ర డ్యామ్‌లో ఇటీవల కొట్టుకుపోయిన 19వ గేటు స్థానంలో తాత్కాలిక గేటు అమర్చేందుకు ఇంజినీరింగ్ నిపుణులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అత్యంత సాహసంతో కూడిన ఈ తాత్కాలిక గేటు ఏర్పాటుపై దేశ వ్యాప్తంగా ఇంజనీరింగ్ నిపుణులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇది సక్సెస్ అయితే.. దేశ ఇంజినీరింగ్ చరిత్రలో అద్భుతఘట్టం ఆవిష్కృతం కాబోతోందని అంటున్నారు.కర్ణాటకలోని తుంగభద్ర డ్యామ్‌లో కొట్టుకుపోయిన 19వ గేటు స్థానంలో తాత్కాలిక గేటు అమర్చేందుకు ఇంజినీరింగ్ నిపుణుల బృందం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ముందుగా.. 75 టన్నుల బరువు ఉన్న ఈ తాత్కాలిక గేటు ఐదు దశల్లో అమర్చేందుకు ప్లాన్ చేశారు. మొదటి దశలో నాలుగు అడుగుల ఎత్తులో మూడు యూనిట్లను ఒకదానికొకటి అతికించి అమర్చనున్నారు.

జిందాల్ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన రెండు క్రేన్ల సాయంతో 60 అడుగుల వెడల్పు.. 20 అడుగుల ఎత్తులో తాత్కాలిక గేటు అమర్చేందుకు సిద్ధమయ్యారు. దీనికి సంబంధించిన విడివిడి భాగాలను డ్యామ్ దగ్గరకు తీసుకురాగా.. ప్రత్యేక పూజలు చేసి పనులు ప్రారంభించారు.తాత్కాలిక గేటును అమర్చే క్రమంలో సుమారు 20 అడుగుల నీటిలోకి క్రేన్ ద్వారా నిపుణులను పంపారు. కానీ.. నీటి ప్రవాహం కారణంగా పరిస్థితులు ప్రతికూలంగా మారడంతో పనులు నిలిపివేశారు. అయితే.. ఇంజినీరింగ్ బృందం చేస్తున్న ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. తుంగభద్ర డ్యామ్ నుంచి 40 వేల క్యూసెక్కుల వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఇబ్బందిగా మారింది. ఇక.. తుంగభద్ర డ్యామ్ నుంచి ఇప్పటికే 70 టీఎంసీల నీరు వృథాగా కిందికి వెళ్తోంది.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాల సేవలు మెరుగు పరచాలి

**- రాష్ట్ర వైద్య ఆరోగ్య సంచాలకులు డా. రవీందర్ నాయక్**



**జగిత్యాల :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాల సేవలు మెరుగు పరచాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్ తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్య ప్రకాష్ తో కలిసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్ జగిత్యాల జిల్లాలోని కొడిమ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తోపాటు మోతే ఆరోగ్య ఉప కేంద్రాలను సందర్శించారు..ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య సంచాలకులు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో రూపొందించిన వివిధ కార్యక్రమాలు, క్షేత్రస్థాయిలో అమలు,ప్రత్యక్షంగా పర్యటించి తెలుసుకొంటూ, తగిన చర్యలు తీసుకోవడం ఈ పర్యటన యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అమలు చేస్తున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాల గూర్చి సమీక్ష నిర్వహించారు.. ముఖ్యంగా కాలానుగున వ్యాధుల పట్ల సంసిద్ధత మరియు ప్రతిరోజు వస్తున్న ఓపి వివరాలు అందులో జ్వరంతో బాధపడుతున్న వ్యక్తులు యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందుతున్న ల్యాబ్ సేవలు, సాధరణ ప్రసవాల గురించి ఆడిగి తెలుసుకున్నారు. . ఆరోగ్య కేంద్రాల్లో అందుతున్న వివిధ ఆరోగ్య సేవలో విషయంలో పూర్తి సంతృప్తి వ్యక్తపరుస్తూ,సేవలను మరింత మెరుగు పరుచాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పసవ సేవలను మెరుగు పరచాలని తెలిపారు.ఆనంతరం ఆరోగ్య సంచాలకులు జిల్లా కేంద్రంలో, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, వైద్య, ఆరోగ్యశాఖ అధికారుల లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

,ఆరోగ్య సేవల అమలు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సమియుద్దీన్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఏ శ్రీనివాస్, డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ,డాక్టర్ జైపాల్ రెడ్డి, డా. అర్చన, యన్ హెచ్.యం డి.పి.ఓ టి రవీందర్, ఎ ఎం.ఓ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు

# ఎమ్మెల్సీగా బొత్స

**- ధృవీకరణ పత్రం అందజేత**

**విశాఖపట్నం** ఉమ్మడి విశాఖజిల్లాలో ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానానికి వైసీపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో బొత్సకు రిటర్నింగ్ అధికారి ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. దీంతో మాజీ మంత్రి, మాజీ ఎమ్మె ల్యే కాస్త ఎమ్మెల్సీ బొత్స అయ్యారు. ఏపీ సార్వత్రిక ఎన్నికల తర్వాత జరిగిన తొలి ఎన్నిక కావడం.. ఇందులో వైసీపీ గెలవడంతో ఆ పార్టీ శ్రేణులు ఆనందంలో మునిగితేలు తున్నాయి.

## మాజీమంత్రులందరూ వచ్చి అన్నా క్యాంటీన్లో భోజనం చేయండి

**- ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**



**తాడేపల్లిగూడెం :** అన్నా క్యాంటీన్లపై విమర్శలు చేస్తున్న మాజీ ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, మంత్రులు అంబటి రాంబాబు ఒకసారి అన్నా కాంటీన్ కి వచ్చి భోజనం చేయాలని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్నా క్యాంటీన్లపై చౌకబారు విమర్శలు చేయొద్దని ఆయన హితవు పలికారు. తాడేపల్లిగూడెం లోని తాలూకా ఆఫీస్ సెంటర్, బలుసులమ్మ గుడి, కాపు కళ్యాణ మండపం ఎదురుగా ఉన్న మూడు అన్నా క్యాంటీన్లు ప్రారంభించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 2014లో తాను మున్సిపల్ చైర్మన్ అయిన తర్వాత మూడు అన్నా క్యాంటీన్ ను ఏర్పాటు చేసే అదృష్టం దక్కిందని గత ప్రభుత్వం పేదవాడి భోజనాన్ని దూరం చేసిన సందర్భంలో మరోసారి పునః ప్రారంభం చేసే అవకాశం దక్కడం తన అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు.

తాడేపల్లిగూడెం పట్టణంలోని మూడు అన్నా క్యాంటీన్లలో 1050 మంది ప్రజలకు అల్పాహారంతో పాటు మధ్యాహ్నం సాయంత్రం భోజనం కూడా అందించేందుకు అన్ని ప్రక్రియలు పూర్తయ్యాయని తెలిపారు. తన పుట్టినరోజు సందర్భంగా ఒక పూట క్యాంటీన్ కయ్యే 10,500 రూపాయలను ఆయన మున్సిపల్ కమిషనర్ కు అందించారు. ప్రతి ఒక్కరూ ఇంట్లో వేడుకలు పుట్టినరోజు వేడుకలకు సందర్భంగా పదివేల 500 రూపాయలు మున్సిపల్ కమిషనర్ లేదా జిల్లా కలెక్టర్ పేరున డిడి తీస్తే వారి పేరుపై అన్నా క్యాంటీన్లో ఒక పూట పేదవారికి భోజనం అందుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని తాడేపల్లిగూడెం నుంచి తొలిసారిగా మొదలు పెడుతున్నామని ఈ కార్యక్రమం రాష్ట్రానికి రోల్ మోడల్ కావాలని కూడా ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వలవల బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ పోయిందని ఫోన్ చేస్తే మద్యం మత్తులో బూతులు తిట్టిన విద్యుత్ ఉద్యోగి

**వరంగల్** వరంగల్- కాశీబుగ్గ ఓసిటీ రోడ్డులోని సబ్ స్టేషన్ పరిధిలో ఓ వినియోగదారుడు కరెంట్ పోయిందని ఫోన్ చేస్తే బూతులు తిట్టిన విద్యుత్ ఉద్యోగి.. స్వాతంత్ర్య దినోత్సవం రోజున విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో కాశీబుగ్గ లోని వినియోగ దారుడు కరుణాకర్ రెడ్డి విద్యుత్తు అధికారులకు ఫోన్ చేసి కరెంటు పోయిందని సమాచారం ఇచ్చాడు.దీంతో అధికారి వినియోగ దారుడిని మద్యం మత్తులో బూతులు తిట్టాడు.

# సామూహిక వరలక్ష్మి వ్రతాలు

పట్టణంలోని శ్రీ అష్టలక్ష్మి సమేత లక్ష్మినారాయణ స్వామి దేవాలయంలో శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు.. ఇందులో భాగంగా కళ్యాణ మండపంలో ఉత్సవమూర్తి అమ్మవారిని ఉంచి సామూహిక వరలక్ష్మి వ్రతాలను ఆలయ అర్చకులు ఇందూరి మధుసూదనా చారి శ్రీ పెరంబుదూరి శ్రీనివాస్ సేనాపతి కృష్ణచంద్ర ల వైదిక నిర్వహణలో నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు తో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.. అనంతరం ఆలయ నిర్వాహకులు బూరుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రావణమాస వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. భక్తుల ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఉచిత అన్నదాన కార్యక్రమానికి కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాల గంగాధర్, చౌటుకూరి అంజయ్య,ఇల్లెందుల వెంకట్రాములు,వెంకటేశ్వరరావు, గంగాధర్, సతీష్, భూమయ్య, పురుషోత్తం, అర్చకులు ఇందుర్తి మధుసూదనా చారి, శ్రీపెరంబుదూరి శ్రీనివాస్, సేనాపతి కృష్ణచంద్ర,భక్తులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



**సిద్దిపేట** సిద్దిపేట రూరల్ మండలం చింతమడక మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యాలయం మొత్తం తిరిగి విద్యార్థులు ప్రశాంతంగా చదువుకొని ఉండేందుకు ఏమైనా సమస్యలు ఉన్నాయా, విద్యార్థులు ఉపాధ్యాయుల సంఖ్య ఎంత అని ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యాలయానికి వచ్చే రహదారి నిర్మానం మరియు కాంపౌండ్ వాల్ నిర్మాణనీ త్వరగా పూర్తయ్యేలా చూడాలని, డార్మిటరీ లేకపోవడంతో తరగతి గదిలోనే ఉంటున్న విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 15 బాత్రూంలు,15 మరుగుదొడ్లు నిర్మించాలని, విద్యాలయం ఆవరణలో విద్యుత్ దీపాలు అమర్చాలని ప్రిన్సిపాల్ మాధవి జిల్లా కలెక్టర్ ను కోరగా విద్యాలయానికి రోడ్డు మరియు కాంపౌండ్ వాల్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అదేవిధంగా మరుగుదొడ్లు, బాత్రూంల నిర్మాణానికి మరియు విద్యాలయ ఆవరణలో విద్యుత్ లైట్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. అనంతరం డార్మెంటరీని సందర్శించి విద్యార్థుల వంట కొరకు ఉపయోగిస్తున్న బియ్యం, కూరగాయలు, పప్పులు, కోడిగుడ్లు ఇతర వంట సామాన్లను మరియు పరిశుభ్రతను పరిశీలించారు. రోజు ఏ రకమైన వంటలు విద్యార్థులకు వండి పెడుతున్నావని వంట మనిషిని అడిగి తెలుసుకుని శుభ్రంగా వంటలు చేసి వేడివేడిగా విద్యార్థులకు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి కూర్చుని భోజనం చేసి ఆహార నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ అన్నం తినక ముందు తిన్న తర్వాత కచ్చితంగా చేతులను కడుకోవాలని, ఆహారాన్ని వృధా చేయకుండా మీకు వడ్డించిన మొత్తం ఆహారాన్ని తినాలని, ఆహారం రుచికరంగా లేకుంటే ప్రిన్సిపాల్ కు చెప్పాలని అన్నారు.అనంతరం ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, మెనూ ప్రకారం ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం మరియు స్నాక్స్ శుభ్రంగా వండి వేడిగా వడ్డించేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు సరిగా ఆహారం తినకపోతే శారీరకంగా సరిగా ఎదగరు కాబట్టి వారు కచ్చితంగా ఆహారం తీసుకునేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులను ఆదేశించారు. కలెక్టర్ వెంట తాసిల్దార్ హరికిరణ్ కుమార్, ఎంపీడీవో మురళీధర్ శర్మ, ఈడబ్ల్యూ ఐడిసి ఏఈ షఫీ తదితరులు ఉన్నారు.

# 6వ స్నాతకోత్సవానికి ఏపీ నిట్ ముస్తాబు

**తాడేపల్లిగూడెం:** నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఏపీ నిట్) 6వ స్నాతకోత్సవానికి




ముస్తాబైంది. ప్రాంగణంలోని రవీంద్ర కళాభారతి ఆడిటోరియంలో ఈ నెల 17న మధ్యాహ్నం మూడు గంటల నుంచి 6 గంటల వరకు నిర్వహించే వేడుకకు అధికారులు ఇప్పటికీ అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు. 2020 -24 విద్యా సంవంత్సరంలో బీటెక్ నాలుగేళ్ళ ఇంజనీరింగ్ కోర్సును పూర్తి చేసుకున్న 527 మంది విద్యార్థులకు (బాలురు 405, బాలికలు122) డిగ్రీలు అందజేయనున్నారు. వీరితోపాటు రెండేళ్ల ఎంటెక్ కోర్సును పూర్తి చేసిన15 మంది (బాలురు 10, బాలికలు 5) విద్యార్థులకు డిగ్రీలు, 25 మంది పరిశోధనా విద్యార్థులకు డాక్టరేట్ పట్టాలను ప్రదానం చేయనున్నారు. సంస్థల్లో మొత్తం 8 కోర్సులను నిర్వహిస్తుండగా ఆయా కోర్సుల్లో అత్యధిక గ్రేడ్ పాయింట్లు సాధించిన ఒక్కొక విద్యార్థి చొప్పున 8 మందికి, బ్యాచ్ వారీగా అత్యధిక గ్రేడ్ పాయింట్లు సాధించిన విద్యార్థికి ఇనిస్టిట్యూట్ తరపున బంగారు పతకాలను అందజేయనున్నారు.ముఖ్య అతిథి వీరే...ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ డాక్టర్ బిఎస్.మూర్తి అధ్యక్షతన నిర్వహించే ఈ పండుగకు హిమాచల్ ప్రదేశ్ లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ బోర్డ్ ఆఫ్ గవర్నెన్సు చైర్మన్, ఐ ఐ టి అల్యూమిని కౌన్సిల్ ప్రెసిడెంట్ డాక్టర్ రవి శర్మ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఏపీ నిట్ డైరెక్టర్ ఇనిస్టిట్యూట్ ప్రోగ్రెస్ రిపోర్ట్ ను అందజేయనున్నారు. బంగారు పతకాలు వీరికే.....కోర్సులవారీగా అత్యధిక గ్రేడ్ పాయింట్లు సాధించి బంగారు పతకాలను అందుకునే విద్యార్థుల వివరాలు ఇలా ఉన్నాయి. బయో టెక్నాలజీకి చెందిన రామిరెడ్డి వెంకట సాయిరెడ్డి 9.62 గ్రేడ్ పాయింట్లు, కెమికల్ ఇంజనీరింగ్ కి చెందిన మంకాల కార్తీక్ 9.44, సివిల్ ఇంజనీరింగ్ కి చెందిన గుబ్బల హారిక 9.12, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ కి చెందిన సలాడీ వెంకట శశి భూషణ్ 9.83, ఈఈఈకి చెందిన టంకాల దీప్తి సాయి 9.09 , ఈసీఈకి చెందిన రెడ్డి వీర వెంకట సాయి కృష్ణ అనిల్ 9.27, మెకానికల్ ఇంజనీరింగ్ చెందిన మంత్రిప్రగడ సాయి అఖిల్ 9.56, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజనీరింగ్ కి చెందిన గంటా మోహిత్ యాదవ్ 8.83 గ్రేడ్ పాయింట్లు సాధించారు. బ్యాచ్ లో అత్యధిక గ్రేడ్ పాయింట్లు సాధించిన సలాడి వెంకట శశిభూషణ్ ఇనిస్టిట్యూట్ తరపున కోర్సువారీగాను రెండు బంగారు పతకాలను అందుకొనున్నారు.

# ఆకాశాన్ని తాకిన పూల ధరలు

**- ప్రజల భక్తిని.. అవసరాలను క్యాష్ చేసుకుంటున్న వ్యాపారస్తులు**

శ్రావణ మాసంలో వరుస శుభకార్యాలు, వరలక్ష్మి వ్రతం కారణంగా పూల ధరలు మూడింతలు పెరిగాయి. దీనికి వాతావరణ మార్పులతో దిగుబడి తగ్గడమూ ప్రభావం చూపుతోంది. గత నెలలో మల్లెల ధర కేజీ రూ 550లు ఉండగా ఇప్పుడు రూ 1,500 పలుకుతోంది.తెల్ల చామంతి రూ 200 నుంచి రూ 350, పసుపు చామంతి రూ 150 నుంచి రూ 400, కనకాంబరంరూ 100 నుంచి రూ 300, లిల్లీ రూ 150 నుంచి రూ 500, జాజులు రూ 300 నుంచి రూ 1,200కు చేరాయి. దీంతో కొనలేక.. కొనక తప్పలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.



# బాలీవుడ్‌పై కన్నేసిన శ్రీలీల

కథల ఎంపికలో జోరు చూపిస్తోంది అందాల తార శ్రీలీల. ఇప్పటికే 'భగవంత్ కేసరి', 'గుంటూరు కారం' లాంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన ఈమె.. ఇప్పుడు బాలీవుడ్‌లోనూ తన నటనను నిరూపించుకోవడానికి సిద్ధమైంది. బాలీవుడ్ కథానాయకుడు సిద్దార్థ్ మల్హోత్రా 'మిట్టి' అనే చిత్రంలో నటిస్తున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. బల్వీందర్ సింగ్ దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పుడీ సినిమాలో కథానాయికగా శ్రీలీల ఎంపికైనట్లు సమాచారం. 'కుటుంబ భావోద్వేగాలతో కూడిన యాక్షన్ థ్రిల్లర్ చిత్రమిది. ఈ కథ విన్న వెంటనే సిద్దార్థ్ సరసన నటించడానికి అంగీకారం తెలిపింది శ్రీలీల. ఈ చిత్రంతో తన బాలీవుడ్ ప్రయాణం ప్రారంభం కాబోతున్నందుకు చాలా ఉత్సాహంగా ఉందీమె. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ సినిమా చిత్రీకరణను అక్టోబరులో మొదలు పెట్టడానికి సన్నాహాలు చేస్తున్నార'ని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం 'రాబిన్‌హుడ్', 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమాలతో బిజీగా ఉంది శ్రీలీల.



# అనిల్ రావిపూడితో వెంకటేశ్ సినిమా

వెంకటేశ్ కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతోంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై శిరీష్, దిల్‌రాజు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 'ఎఫ్2', 'ఎఫ్3' సినిమాల తర్వాత ఈ ముగ్గురి కాంబోలో వస్తున్న చిత్రమిది. ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరి కథానాయికలు. ఈ సినిమా ఇటీవలే పొల్లాచ్చిలో కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించుకున్న సంగతి తెలిసిందే. ఇటీవలే ఈ చిత్ర సెట్లోకి వెంకటేశ్ అడుగు పెట్టారు. ఈ మేరకు చిత్ర బృందం ఓ మేకింగ్ వీడియోని పంచుకుంది. దీన్ని బట్టి ఈ ప్రస్తుత షెడ్యూల్‌లో వెంకీతో పాటు మిగిలిన ప్రధాన తారాగణంపై కుటుంబ నేపథ్య సన్నివేశాలు తెరకెక్కిస్తున్నట్లు అర్థమవుతోంది. ఈ చిత్రంలో వెంకటేశ్ మాజీ పోలీసు అధికారిగా కనిపించనున్నారు. తన అందమైన భార్య.. మాజీ ప్రియురాలు మధ్య జరిగే క్రైమ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉండనుంది. ఇది వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాకి భీమ్స్ సిసిరోలియో సంగీత మందిస్తుండగా.. సమీర్ రెడ్డి ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.



# ఆర్ఆర్ఆర్‌లో రామ్‌చరణ్ నటన అదుర్స్

## - ఫ్రెంచ్ హీరో లూకాస్ బ్రావో ప్రశంసలు

భారతీయ సినిమా స్థాయిని ప్రపంచానికి చాటి చెప్పిన చిత్రం 'ఆర్ఆర్ఆర్'. ఈ సినిమాతో రామ్ చరణ్ , ఎన్టీఆర్‌లకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది. పలువురు హాలీవుడ్ ప్రముఖులు గతంలో ఈ సినిమాను ప్రశంసించగా.. తాజాగా ఫ్రెంచ్ హీరో లూకాస్ బ్రావో.. రామ్ చరణ్‌ను మెచ్చుకున్నారు. ప్రస్తుతం ఈ వీడియోను ఆయన అభిమానులు షేర్ చేస్తున్నారు. దీంతో ఎక్స్‌లో 'ఆర్ఆర్ఆర్' పేరు దేశవ్యాప్తంగా ట్రెండింగ్‌లోకి వచ్చింది. ఆర్ఆర్ఆర్'లో మెయిన్ హీరో రామ్ చరణ్ నటన అద్భుతం. ఎంట్రీ సీన్, ఎమోషనల్ సన్నివేశాల్లో బాగా నటించారు. యాక్షన్ సీక్వెన్స్‌లలోనూ ఆకట్టుకున్నారు' అని ప్రశంసించారు. ఎస్.ఎస్.రాజమౌళి ( దర్శకత్వంలో రామ్‌చరణ్, ఎన్టీఆర్ కథానాయకులుగా నటించిన పీరియాడిక్ యాక్షన్ డ్రామా '2022లో విడుదలైన ఈ మూవీ



బాక్సాఫీస్ వద్ద రూ.1300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఆస్కార్ అవార్డుల్లోనూ సత్తా చాటిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్'తో బిజీగా ఉన్నారు. శంకర్ దర్శకత్వంలో పొలిటికల్, యాక్షన్ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ కథాంశంతో సిద్ధమవుతోంది. ఇందులో రామ్ చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నట్లు సమాచారం. కియారా అద్వాణీ హీరోయిన్‌గా కనిపించనుండగా.. అంజలి, శ్రీకాంత్, సునీల్, ఎస్.జె.సూర్య, సముద్రఖని, నవీన్ చంద్ర తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

# సిస్టర్ ఫ్రాన్సెస్కా పాత్రలో టబు




'కథ విన్న వెంటనే... ఎలాంటి సందేహం లేకుండా సిస్టర్ ఫ్రాన్సెస్కా పాత్రలో నటించడానికి అంగీకరించాను' అంటోంది బాలీవుడ్ సీనియర్ నాయిక టబు. ఎంతో మంది అగ్రతారల సరసన నటించి మెప్పించిన ఈ భామ.. త్వరలో 'డ్యూన్:ప్రాఫెసీ' అనే హాలీవుడ్ వెబ్‌సిరీస్‌తో రాబోతుంది. విజయవంత మైన 'డ్యూన్' వెబ్‌సిరీస్‌కి ప్రీక్వెల్‌గా డెనిస్ వి÷-లలెనెయువ్ రూపొందిస్తున్న సిరీస్ ఇది.కథ విన్న వెంటనే... ఎలాంటి సందేహం లేకుండా సిస్టర్ ఫ్రాన్సెస్కా పాత్రలో నటించడానికి అంగీకరించాను అంటోంది బాలీవుడ్ సీనియర్ నాయిక టబు. ఎంతో మంది అగ్రతారల సరసన నటించి మెప్పించిన ఈ భామ.. త్వరలో 'డ్యూన్:ప్రాఫెసీ' అనే హాలీవుడ్ వెబ్‌సిరీస్‌తో రాబోతుంది. విజయవంతమైన 'డ్యూన్' వెబ్‌సిరీస్‌కి ప్రీక్వెల్‌గా డెనిస్ వి÷-లలెనెయువ్ రూపొందిస్తున్న సిరీస్ ఇది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. ఇందులోని తన పాత్ర గురించి కొన్ని ఆసక్తికర సంగతులను పంచుకుంది. ఇందులో సిస్టర్ ఫ్రాన్సెస్కా పాత్రను పోషించడం మంచి అనుభవం. ఈ పాత్ర కోసం నన్ను సంప్రదించినప్పుడు ఒక్క నిమిషం కూడా ఆలోచించకుండా అంగీకరించాను. బలమైన, తెలివైన, ఆకర్షణీయమైన పాత్ర ఇది. ఒక నటికి ఇలాంటి పాత్రల్లో నటించినప్పుడు చాలా సంతృప్తిగా ఉంటుంది.

మునుపెన్నడూ ఇలాంటి భిన్నమైన పాత్రను పోషించలేదు. ఇది ఈ సిరీస్‌కే ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. ఇలాంటి ఓ గొప్ప కథతో ప్రేక్షకులను పలకరించడం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని చెప్పుకొచ్చింది. మనిషి మనుగడకు ముప్పు తెచ్చే శక్తులతో హర్కొనెస్ సిస్టర్స్ ఎలా పోరాడారనే కథాంశం ఆధారంగా దీన్ని రూపొందించారు.

# తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన రజిషా విజయన్



తనదైన నటనతో తమిళంతో పాటు తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది రజిషా విజయన్. కోలీవుడ్ స్టార్ కార్తి హీరోగా నటించిన 'సర్దార్' చిత్రంలో ఆమె పోషించిన పాత్రకు మంచి గుర్తింపు వచ్చింది. ప్రస్తుతం తెరకెక్కుతోన్న 'సర్దార్2'లోనూ రజిషా కీలక పాత్ర పోషిస్తోందని మేకర్స్ గురువారం ప్రకటించారు. ఆమెకు వెల్‌కమ్ చెబుతూ స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. పిఎస్ మిత్రన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, ఆషికా రంగనాథ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఎస్ జే సూర్య మరో ప్రముఖ పాత్ర చేస్తున్నాడు. ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్ లక్ష్మణ్ కుమార్ నిర్మిస్తున్నారు. శరవేగంగా షూటింగ్ జరుగుతోందని, భారీ బ్జడెట్‌తో రూపొందిస్తున్నట్టు నిర్మాత తెలియజేశారు. యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నాడు. రెండేళ్ల క్రితం వచ్చిన 'సర్దార్' సక్సెస్ అందుకోవడంతో సీక్వెల్‌పైనా అంచనాలు ఏర్పడ్డాయి.

# మరో సినిమాపై చిరు దృష్టి



కథానాయకుడు చిరంజీవి ప్రస్తుతం 'విశ్వంభర'తో సెట్స్‌పై గడుపుతున్న సంగతి తెలిసిందే. వశిష్ఠ తెరకెక్కిస్తున్న ఈ సోషియో ఫాంటసీ థ్రిల్లర్ ఇప్పటికే ముగింపు దశకు చేరుకుంది. ఈ నేపథ్యంలోనే దీని తర్వాత చిరు చేయనున్న ప్రాజెక్ట్ ఏదన్నది అందరిలో ఆసక్తి రేకెత్తిస్తోంది. అయితే ప్రస్తుతం సినీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం మోహన్‌రాజా దర్శకత్వంలో చిరు ఓ సినిమా చేసేందుకు పచ్చజెండా ఊపినట్లు తెలుస్తోంది. దీనికి బి.వి.ఎస్ రవి కథ అందిస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఈ స్క్రిప్ట్ పనులు ముగింపు దశకు చేరుకున్నాయని.. ఈ ఏడాదిలోనే ఈ చిత్రాన్ని పట్టాలెక్కించనున్నారని వార్తలొస్తున్నాయి. నిర్మాతగా చిరు తనయ సుస్మిత కొణిదెల వ్యవహరించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నెల 22న చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రాజెక్ట్‌పై స్పష్టత వచ్చే అవకాశముంది.

PRINTED, PUBLISHED AND OWNED BY NALAM SHASHIDHAR, PRINTING AT SHARADHA PRINTERS #3-6-194, SHASTRI ROAD, KARIMNAGAR-505001.
PUBLISHED FROM #9-9-95/1, RAMNAGAR, KARIMNAGAR DISRICT, TELANGANA STATE, PIN-505001, Email id: tgktelugudaily@gmail.com, Editor : NALAM SHASHIDHAR, RNI NO: TELTEL/2014/54796, CELL: 91-9951242422.